17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,21 సెప్టెంబర్ 2024



# ఇది మంచి ప్రభుత్వం -వంక పెట్టలేని ప్రభుత్వం



కాకినాడ, మేజర్ న్యూస్ : కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వం మంచి ప్రభుత్వం-వంకపెట్టలేని ప్రభుత్వం అని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర కార్యాలయంలో సుబ్బు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చుండ్రు వీర్రాజు చౌదరి, విశాఖ జిల్లా నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చుక్క సుదర్శన్ రావు అధ్యక్షుడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కోసి సంబురాలు జరిపారు. ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 848వ రోజు పేదలకు భోజన వసతి కల్పించారు. మాజీ ఎమ్మెల్సీ పార్టీ కార్యదర్శి టి.డి.జనార్దన్ ఏర్పాటు చేసిన అన్నా ఎన్టీఆర్ 100 యూ ట్యూబ్ ఛానెల్ సభ్యత నమోదు ప్రారంభించారు. కార్యక్రమంలో బత్తుల సూర్య ప్రసాద్, మల్లాడి జయబాబు, మండపాక నాగబాబు, కర్రి వీరబాబు, బీజేపీ మహిళా మోర్చా నాయకులు పెమ్మాడి శైలజ, ఫిరోజ్ రబ్బానీ, జోసెఫ్ ప్రశాంత్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలోయువత కీలకం

- రాబోయే ఐదేళ్లలో మూడో ఆర్థిక శక్తిగా భారతదేశం
- యువతలో మంచి నాయకత్వ లక్షణాలు ఉంటే సత్ ఫలితాలు సాధ్యం
- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి - కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజానగరం, మేజర్ న్యూస్ :** యువతలో మార్పు తీసుకురావాలని తపన, సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞతతో కూడి సరైన విధానాలు ఉపయోగించడం ద్వారా భారతదేశ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో యువత పాత్ర కీలకం కానుందని ఎం. పి. దగ్గుబాటి పురందరేశ్వరి, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నన్నయ యూనివర్సిటీ ఆవరణలో జరిగిన యువజన ఉత్సవాలు 2024 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతి సురక్షితంగా యువత చేతిలో ఉందన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పం, తపన యువతలో ఉండాలన్నారు. ప్రపంచ దేశాల్లో 60% పైగా 35 ఏళ్లు లోపున ఉన్న యువ శక్తి మన ఆస్తి అన్నారు. నేడు ప్రపంచంలో ఆర్థిక శక్తిగా ఎదిగిన దేశాలు వృద్ధాప్య ఛాయలను కలిగి ఉండగా భారతదేశం ఒకటే భవిష్యత్తు అభివృద్ధికి కోలమానంగా ఉందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచ స్థాయిలో అత్యున్నత శిఖరాల్లో ఉంచేలాగా కృషి చేస్తున్నారు. గతంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారతదేశం నేడు ఐదవ స్థానానికి చేరుకుందని రాబోయే ఐదేళ్లలో మూడో స్థానానికి చేర్చే దిశలో ఆలోచన చేస్తున్నామన్నారు. దేశ జనాభాలో 50% పైగా ఉన్న మహిళల ను ప్రోత్సహించి వారికి సముచిత స్థానంకల్పించాల్సి ఉందన్నారు. మహిళలు రక్తహీనత, అనీమియా ఇతర అనారోగ్య కారణాల వలన బాధపడుతున్నారని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధి పథంలో



నడపడంలో యువత కీలకమైన బాధ్యతలను స్వీకరించాలన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ యువతలో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నప్పుడేవిజయాలు సాధ్యం అవుతాయని, సమిష్టిగా పనిచేసి విజయాలను సొంతం చేసుకోవాలి అన్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన విధానంలో వినియోగించు కోవడంమనపై ఉన్నబాధ్యత అన్నారు. విజ్ఞతతో కూడి సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు దేశ అభివృద్ధిలో వాటిద్వారా ఒనగూరే ప్రయోజనం అందుబాటులోకి తీసుకుని రావడం లో యువత పాత్ర కీలకం అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వినూత్నమైన ఆలోచనలకు సృజనాత్మకత జోడించి ఆవిష్కరణ చేపట్టాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,బత్తుల బలరామ కృష్ణ మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో యువత కీలకమైన పాత్రను చేపట్టాలన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించడంలో యువశక్తి కీలకమన్నారు. రాజమండ్రి నగరంలో దామెర్ల రామారావు ఆర్టిగ్యాలరీ,రాళ్లబండి సుబ్బారావు మ్యూజియం, నేదునూరి గంగాధర్ గ్రంథాలయం వంటి ఎన్నో దర్శనీయ స్థలాలు ఉన్నాయనీ, వాటి గురించి యువత తెలుసుకుని, మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించటానికి తోడ్పడాల్సి ఉందన్నారు. స్టెప్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ కే.శారద దేవి మాట్లాడుతూ, ఈ ఏడాది యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా, రాష్ట్ర దేశ స్థాయిలో సైన్స్ అండ్ టెక్నాలజీ ఆవిష్కరణల నేపథ్యంలో యువజన దినోత్సవం నిర్వహించడం జరుగు తుందన్నారు. సాంస్కృతి కార్యక్రమాల విభాగంలో వ్యక్తిగత బృందాల కేటగిరిలో ఫ్లోక్ డ్యాన్స్ కేటగిరిలో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందినవారు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవుతారని, అక్కడి నుండి జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. గత ఏడాది నాసిక్లో జాతీయస్థాయి పోటీలను నిర్వహించారని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా సాంస్కృతిక రాజధానిగా గుర్తింపు కలిగి ఉన్నదని పెద్ద ఎత్తున ఇక్కడ యువత ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.
జిల్లాస్థాయి యువజన నాలుగు విభాగాలకు సంబంధించి నేపద్య విభాగం, సాంస్కృతిక విభాగం, జీవన నైపుణ్యం, యువకృతి విభాగాలకు సంబంధించి మొత్తం1369 పాల్గొనడం జరిగింది. నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కే శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వాలనతో తూర్పుగోదావరి జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు 2024 ను ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ కమిషనర్, ఎండి, ఏపీ ఎస్టిఈపి, కే .శారదా దేవి, కాకినాడసీఈవో, సెట్ రాజ్ కెవస్ వి.కాశీ విశ్వేశ్వర రావు, రాజనగరం శాసన సభ్యులు, బత్తుల రామకృష్ణ,రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి,ఆదికవి నన్నయ్య యూని వర్సిటీ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ వై. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆంధ్రప్రదేశ్ -వియత్నాం టూరిజం కాన్క్లేవ్- 2024

- కాన్క్లేవ్‌కు హాజరైన 200 మందికి పైగా పర్యాటక ప్రతినిధులు
- రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- వియత్నాం తరపున ముఖ్యఅతిథిగా హాజరైన హెచ్.ఈ. ఎంగ్యూయేన్ థాన్హయ్
- ఐరా ఓవర్సీస్ స్టడీస్ ఆధ్వర్యంలో కార్యక్రమం





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** విజయవాడ నోవాటెల్ హోటల్‌లో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్క్లేవ్- 2024 శుక్రవారం ముగిసింది. 200 మందికి పైగా పర్యాటక ప్రతినిధులు ఈ కాన్క్లేవ్‌కు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హాజరయ్యారు. వియత్నాం తరపున ముఖ్య అతిథిగా హెచ్. ఈ. ఎంగ్యూయేన్ థాన్హయ్ హాజరయ్యారు. ఐరా ఓవర్సీస్ స్టడీస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, వియత్నాం మధ్య పర్యాటక మరియు కల్చరల్ ఎక్స్ఛేంజ్‌కు మరింత బలం చేకూర్చే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు, ఇండియా, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అవకాశాలు, అభివృద్ధిపై దృష్టి సారిస్తామని ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు ప్రధాన బౌద్ధ సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదన చేశారు. రాష్ట్ర పర్యాటక రంగం అవకాశాలను వివరించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలు, సంస్కృతి, ప్రత్యేకతలను తెలుపుతూ వీడియో ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది.

## కిమ్స్ కళాశాలలో స్మార్క్ సమావేశాలు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అమలాపురం కిమ్స్ వైద్య కళాశాలలో ప్రత సంవత్సరం మూడు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా జరిగాయి. దక్షణ భారత వైద్య విద్యార్థుల వార్షిక ప్రయోగాత్మక అవగాహనా సమ్మేళనం సమావేశాలలో రెండవరోజు అనేక వర్క్ షాప్‌లు, పేపర్ ప్రెజెంటేషన్ పోటీలు నిర్వహించారు. కిమ్స్ ఫోరెన్సిక్ విభాగ అధిపతి డా.గోలకోటి రంగారావు ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ విభాగం వారిచే ఏర్పాటు చేయబడిన నేర పరిశోధన మరియు ఆయుధ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. జిల్లా ఎస్.పి. బి.కృష్ణ రావు అనుమతితో రిజర్వు డి.ఎస్.పి. విజయసారథి బృందం ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో బాంబుల అన్వేషణ, తనిఖీ పరికరాలు, డ్రోన్ లు, డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ విభాగం వారి నేర ఘటనా పరిసరాల పరిశీలన, వేలిముద్రల సేకరణ, పరిశోధన, పోలీస్ సమాచార సాధనాల మరియు వివిధ రకాల తుపాకులు వివరాల ప్రదర్శన వైద్య విద్యార్థులందరిని ఆకట్టుకున్నాయి. నేర పరిశోధనా రంగంలో వైద్య విద్యార్థులకు గల ఉద్యోగ అవకాశాలను తెలుసుకోడానికి వారిలో ఆసక్తిని పెంచడానికి ఈ ప్రదర్శన ఉపయోగ పడుతుందని ఫోరెన్సిక్ విభాగ ప్రొఫెసర్ డా. సహనావాజ్ తెలిపారు. ఈ సందర్భంగా డీన్ డా. ఆనంద్ ఆచార్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో తొలిసారిగా ఇటువంటి పోలీస్ విభాగ నేర పరిశోధన విభాగ వ్యవస్థల ప్రదర్శన నిర్వహించారని, ఈ అరుదైన ప్రదర్శన వైద్య విద్యార్థులకు విజ్ఞానాభివృద్ధికి మంచి అవకాశమని తెలిపారు. ఇటువంటి విద్యా సంబంధిత కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న కిమ్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో దక్షిణ భారతదేశంలోని అనేక వైద్య కళాశాలల నండి కూడా సుమారు 1000 మందికి పైగా వైద్య విద్యార్థులు విచ్చేసి అనేక వర్కుషాప్ లలో పాల్గొన్నారు. సాయంత్రం పాటల పోటీలు మరియు మ్యూజికల్ నైట్ కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ స్మార్క్ సమావేశాలను విజయవంతంగా నిర్వహిస్తున్న విద్యార్థులను మరియు వారికి మార్గదర్శకులుగా ఉన్న డీన్ డా. ఆనంద్ ఆచార్యని, ఉపాధ్యాయులు డా.సచ్చిదానంద మూర్తి, డా.రేణు వసంత్, డా.అబ్దుల్ సలాం, డా.సహనావాజ్ తదితరులను కిమ్స్ ఛైర్మన్ కె.వి.వి. సత్యనారాయణ రాజు మరియు కిమ్స్ ఎం.డి. రవి కిరణ్ వర్మ అభినందించారు.

## తిరుపతి లడ్డును అపవిత్రం చేసారు



అమలాపురం, మేజర్ న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకన్న ప్రసాదమైన లడ్డూని గత ప్రభుత్వం అపవిత్రం చేసిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ళ దొరబాబు అన్నారు. తిరుమల తిరుపతి లడ్డూ తయారీ కోసం నెయ్యి కాకుండా జంతు నూనె వాడినట్లు నిర్ధారణ అయిందన్నారు. ఎంతో విశిష్టత ఉన్న లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న సమాచారం భక్తులను తీవ్ర కలవరానికి గురిచేస్తోందన్నారు. గత వైసిపి ప్రభుత్వం తిరుమల లడ్డూను అపవిత్రం చేసిందంటూ సంచలన ప్రకటన చేశారు.

## ఆర్థికసంక్షోభంలోనూ లబ్ధిదారులకు
# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అమలు చేసింది



- ప్రభుత్వ ఏర్పడిన మొదటి 100 రోజుల్లోనే లబ్ధిదారులకు హామీలను అమలు చేసింది
- దేశంలోనే ఒక తిరుగులేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది
- రాబోయే దీపావళి నుంచి ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం.
- సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందని అందుకు ఈ వంద రోజుల్లో అమలు చేసిన కార్యక్రమాలే నిదర్శనమని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక 1,2,49,50 డివిజన్లకు సంబంధించి ముంబై కాలనీలో ఏర్పాటుచేసిన" ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌కేతన్‌గార్గ్, స్థానికనాయకులు అధికారులతో కలిసి శాసన సభ్యులు ఆదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!" అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం అన్నారు. పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అని ఆయన పేర్కొన్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు నిధులను అందించి పంచాయతీలకు ప్రాణం పోశామన్నారు.ఉద్యోగస్తులకు ఒకటవతేదీన జీతాలు అందిస్తున్నామన్నారు.పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి గడిచిన వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామన్నారు.
నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించాలని దిశగా పనిచేస్తున్నాయన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర సహకారం చేస్తుందని ఆ దిశగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటీవల విజయవాడ నగరం వరదలలో ఆర్థిక నష్టాన్ని ఆపలేకపోయినా ప్రాణ నష్టం లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రిలా కాపాడారని ఆయన పేర్కొన్నారు. రాబోయే దివాళి నాటికి ఇచ్చిన హామీలు మరొక పథకం అయిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. గత ప్రభుత్వం అన్యాయంగా అర్హులైన వారికి కూడా పెన్షన్ ఇవ్వలేదని, అటువంటి వారిని గుర్తించే వారి అర్హత మేరకు పెన్షన్లు అందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. అదేవిధంగా 50 సంవత్సరాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు వారి అర్హత మేరకు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రయోజనాలు కోరుతూ ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు తెలియజేసే విధంగా ఆరు రోజులు పాటు నగరంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాక్షాత్తు కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కూడా జంతువులు నుంచి తీసిన కొవ్వు ను ఆవు నెయ్యిగా సృష్టించి గత ప్రభుత్వం కల్తీ నెయ్యి సప్లై చేయటం అనేది క్షమించరాని నేరమని, ఇందుకు దేవుడే వారికి శిక్షను విధించడం వలన 11 సీట్లకే పరిమితమయ్యారని పేర్కొన్నారు. ఈ 100 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రతను కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని త్వరలో ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆదిశగా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పనిచేస్తున్నారని శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొ న్నారు.
మున్సిపల్ కమిషనర్ కాటన్ గార్గ్ మాట్లాడుతూ నగరంలో మూడు అన్న క్యాంటీన్ అవి విజయవంతంగా నడుస్తున్నాయని మరో రెండు అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. అదేవిధంగా కాలుష్య రహిత నగరం గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాల్లో ప్రయోజనాలను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పి.ఎం.సత్యవేణి, ఎస్. ఈ జి సాంబశివరావు నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్కినేని శతజయంతి వేడుకలు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నటసామ్రాట్ స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అక్కినేని సీనియర్ అభిమాని డి.ఎన్.ఎస్.రాజు ఆధ్వర్యంలో స్థానిక జ్యోతుల మార్కెట్ సమీపంలోని సంగీత లాడ్జిలో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్నీడి మూర్తి,అశోక మిలట్రీ హొటల్ అధినేత మీసాల రాజు, కాకినాడ నగర హొటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.
తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి అక్కినేని నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అభిమానులు సమక్షంలో కేకు కోసి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా రాజు, మూర్తి మాట్లాడుతూ నటసామ్రాట్ అక్కినేని తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారనిఅన్నారు.శతజయంతి సందర్భంగా అక్కినేని అభిమానులు సమక్షంలో వేడుకలు జరిపామని, ఇటువంటి



కార్యక్రమాలు మునుముందు కూడా జరుగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ధర్మేంద్ర, గోవిందు, రామకృష్ణ, అధిక సంఖ్యలో అక్కినేని అభిమానులు పాల్గొన్నారు.

# సొసైటీల్లో అక్రమాలు

- గత ప్రభుత్వ పాపాలు- పట్టించుకోని సహకారశాఖ అధికారులు



**కాకినాడ,మేజర్ న్యూస్ ప్రతినిధి :** గత వైసిపి ప్రభుత్వంలో సహకార సంఘాలు కూడా భ్రష్టు పట్టాయి. ముఖ్యంగా కాకినాడ రూరల్ నియోజవర్గంలో అవినీతి పెద్ద ఎత్తున జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. కరప ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో జరిగిన అవినీతిపై శుక్రవారం కొందరు రైతులు ఆందోళన చేశారు. ఈ సొసైటీ పైభాగంలో రూ.1.30 లక్షలు వెచ్చించి మరో భవనాన్ని కట్టారు. కానీ పూర్తికా లేదు. ఆడిటింగ్ జరుపకుండానే బిల్లులు ఇచ్చేసారు. దీనిపై నిలదీస్తే తనకేమీ తెలియదని కార్యదర్శి బదులు ఇచ్చాడని రైతు సుబ్బరాజు వెల్లడించారు. అదేవిధంగా ఈ సొసైటీ వద్ద ఉంచిన ఇసుక, ఇటుక మాయమైందని, ఎవరికి ఇచ్చారని ప్రశ్నించినా సెక్రటరీ సమాధానం చెప్పడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. ఇక కాకినాడ రూరల్ సర్పవరం సొసైటీలో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి. జనసేన సీనియర్ నేత, సర్పవరం భావన్నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ పుల్లా శ్రీరాములు దీనిపై ఫిర్యాదు చేసారు. ఈ నేపథ్యంలో శనివారం సహకారశాఖ అధికారులు ఈ సొసైటీ తనిఖీకి విచ్చేస్తున్నారు. ఎన్ని లక్షల రూపాయలు అక్రమాలు వెలుగు చూస్తాయోనని రైతులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం, సహకార శాఖ నిర్లక్ష్యం వల్లే సొసైటీలు అవినీతి బాట పట్టాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్ని సొసైటీలలో ఆడిటింగ్‌తోపాటు ప్రత్యేక విచారణ జరిపించాలని రైతాంగం కోరుతోంది.

## పిడిఎస్‌యు స్వర్ణోత్సవ కరపత్రం ఆవిష్కరించిన జేఎన్టీయూ విసి మురళీకృష్ణ



కాకినాడ, మేజర్ న్యూస్ : అందరికీ సమాన విద్య అందాలని సమసమాజ నిర్మాణం కొరకు నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకై ఎంతోమంది విద్యార్థి అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో అలుపెరగని ఉద్యమం చేస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు విద్యార్థి ఉద్యమ పోరుబాటలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని అక్టోబర్ 24న పిడిఎస్‌యు పుట్టిన ఉస్మానియా యూనివర్సిటీలో స్వర్ణోత్సవ సభ రెండు తెలుగు రాష్ట్రాల కమిటీలు సంయుక్తంగా నిర్వహించుకుంటుంది. సర్వోత్సవ సభ సంబంధించి కరపత్రాన్ని శుక్రవారం కాకినాడ జేఎన్టీయూ యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ ఆవిష్కరణ చేశారు. పిడిఎస్‌యు స్వర్ణోత్సవ సభ విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు భూషణం, ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్, ఉపాధ్యక్షులు ఎన్వి మహర్షి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి క్రికెట్ కిట్ అందజేత



**కరప, మేజర్ న్యూస్ :** కరప మండలం, వేలంగి గ్రామానికి చెందిన అస్మద్‌కు కరప గ్రామానికి చెందిన వ్యాపారవేత్త అడపా శ్రీనివాసరావు రూ.10 వేలు విలువచేసే క్రికెట్ కిట్‌ను అందజేశారు. శుక్రవారం కరపలో స్థానిక నాయకులు చేతుల మీదుగా అస్మద్‌కు కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు భోగిరెడ్డి కొండబాబు, యాళ్ల పండు, పోలినాటి శ్రీను (జేమ్స్), పంతాడ సురేష్, మంచాల శ్రీనివాస్, నక్కా శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షునికి ఘన సన్మానం



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్య వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎంపికైన సందర్భంగా ఎనుముల కృష్ణ పద్మరాజుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కొమ్మూరి వెంకటాచల ప్రసాద్, కోశాధికారి దొమ్మేటి సాయి, బులియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రేకపల్లి సూరిబాబు, అధ్యక్షులు మేడిచర్ల త్రిమూర్తులు, మాజీ అధ్యక్షులు చింతలపూడి సత్తిబాబు, వాసిరెడ్డి ఈసు, వ్యవస్థాపక అధ్యక్షులు గోకర కొండ హరిబాబు, ముఖ్య సలహాదారుడు నల్ల పవన్, గోకలకొండ గంగనాయుడు, ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి, నమ్మిన వీరబాబు, ఆనిపోజు శ్రీనివాసు, గోకరకొండ ప్రసాద్, కోకా రాంబాబు, దండమేను సూర్యనారాయణ, కట్టోజు సుబ్బారావు, అశెట్టి శ్రీను మరియు జిమ్ కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**– వంద రోజులు కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష దేవి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అమలు చేయడం జరుగుతుందని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. శుక్రవారం రంపచోడవరం మండలం మడిచర్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడారు. రచ్చబండలో రాష్ట్రంలో యన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' అనే ప్రోగ్రాం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించే కార్యక్రమం సమావేశానికి రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీనవర్గాలవారికి వివిధ రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే వివిధ రకాలైన పింఛన్లు పొందుతున్న వారికి 7వేల రూపాయలు చొప్పున అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. మూడు వేల రూపాయలు ఉన్న పించను 4వేలకు రూపాయలకు పెంచడం జరిగిందని ఆమె తెలిపారు అదేవిధంగా ప్రతి నెల ఒకటవ తారీఖున లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు సంబంధిత ఉద్యోగాలకు టీచర్ల ట్రైనింగ్ అయినవారికి 16,437 మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల రిక్రూట్మెంట్ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతిరోజు పేదవారి ఆకలి తీర్చే విధంగా మన రాష్ట్రంలో 175 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా మన రంపచోడవరంలోని అన్న క్యాంటీన్ త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా అర్హులైన వారికి పక్క గృహాలు



ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. జల జీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. పందిరి మామిడి చవిటి దిబ్బల రోడ్డు, మడిచర్ల గ్రామంలో త్రాగునీటి సమస్య ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచి తెలియజేయగా పందిరి మామిడి చవిటి దిబ్బలు రోడ్డు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా కొత్త పాస్ బుక్కులు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు, అమరావతి రాజధాని పూర్తి చేసుకొనుటకు కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.రాజవొమ్మంగి, అడ్డతీగల గ్రామాలలోని హైస్కూల్‌లకు ఒక్కొక్క స్కూలుకు 8 లక్షల రూపాయలు చొప్పున అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. రాజవొమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇన్వెర్టర్ రోగుల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. రంపచోడవరం ప్రధాన కేంద్రంలో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం అనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న పథకాలు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అర్హులైన వారందరికీ వివిధ రకాలైన పింఛన్లు ఒకటవ తారీఖునే పంచాయతీల పరిధిలో గ్రామాలలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పందిరి మామిడి నుండి చవితి దిబ్బల్ రోడ్డు పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ ద్వారా ఏజెన్సీలోని పివి టీజీలను గుర్తించి పక్క గృహాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఏజెన్సీలోని వివిధ గిరిజన తెగలకు సంబంధించిన గిరిజనులకు సంక్షేమ పథకాల ద్వారా అర్హులైనవారికి అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జల జీవన్ మిషన్ ద్వారా త్రాగునీటికి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ మాట్లాడుతూ అర్హులైనవారికి వివిధ రకాలైన సర్టిఫికెట్లు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి మంజూరు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఉమ్మడి కుటుంబంలోని భూములకు విడదీసుకునే విధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలకు తెలుసుకొని పరిష్కారం కొరకు అందుబాటులో ఉండడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మఠం విజయభాస్కర్, సర్పంచ్ చిలకల విజయశాంతి, ఎంపీటీసీ బచ్చుల మంగాదేవి, చెల్లుబోయిన శ్రీనివాసరావు, కారం సురేష్, కారం సింహాచలం, అడబాల బాపిరాజు, సలాది బాపిరాజు, పెంటపాటి మోహన్ కృష్ణ, సిద్ధ వెంకన్న బాబు, ఈకా బుల్లి కొండల దొర, పండా చెల్లన్న దొర, వై.నిరంజనీ దేవి, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సూర్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## 'ఇది మంచి ప్రభుత్వం' సజావుగా నిర్వహించాలి - ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివా లయం సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం పై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం గత 100 రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అయిన పింఛన్ల సొమ్ము పెంపు, మెగా డీఎస్సీ, రైతులకు ధాన్యం కొనుగోలు సొమ్ము విడుదల, అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు, ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు వంటి కర పత్రం రూపంలో ఇంటింటికీ వెళ్లి సచివాలయం సిబ్బంది పంపిణీ చేయాలని ఆదేశించారు. 21 గ్రామ పంచాయతీలకు నియమించిన ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించి ఈ నెల 26 నాటికి పూర్తి చేయాలన్నారు. అమలాపురం శాసనస భ్యులు అయితాబత్తుల ఆనందరావు 21.9.24న దేవగుప్తంలో, 25.9.24 న గుండేపూడిలో ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజా వేదిక నిర్వహిస్తారు కావున మండల స్థాయి అధికారులు అందరూ హాజరు కావాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులకు, పాత్రికేయులకు ఈ కార్యక్రమంపై తగు సమాచారం కార్యదర్శులు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏఓ బి.లక్ష్మణరావు, ఈఓఆర్డీ ఎన్.వి.సత్యనారాయణ, కార్యదర్శులు రాజమోహన్, శ్రీనివాస్, సత్యనారయణ, శివశంకర్, ప్రసాద్, వీరబాబు, మృదుల, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, సచివా లయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం.. మన ప్రభుత్వం

**– అవంతి నగర్‌లో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** చంద్రన్న పవనన్న పాలనలో వందరోజులు పూర్తి అయిన సందర్భంగా సంక్షేమ పథకాలు అమలులో వందశాతంపై తిమ్మాపురం సచివాలయం సిబ్బంది డిజిటల్ ఆఫీసర్ సాయి గణేష్ అధ్వర్యంలో అవంతి నగర్‌లో ఇంటింటి వెళ్లి నేరుగా ప్రజలను కలిసి ఇది మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం కరపత్రాలను వారికి అందించి, అమలు అయిన సంక్షేమ పథకాలు వారికి వివరించి ఈ ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీతో 16 వేల 437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం, పింఛన్లు పంపిణీ ఒకేసారి 1000 రూపాయలు పెంచి 4000 చేసి ఒకటో తారీకు ఇవ్వడం, ప్రతి నెల ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు అందడం, పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ ఏర్పాటు, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడం, ఇటీవల విజయవాడలో జరిగిన వరదల జల విలయానికి పది రోజులు పాటు బస్సులో ఉండి సీఎం చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడుకోవడం, మరో ప్రక్క ఉభయగోదావరి జిల్లాలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వరద నిర్మూలనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం ఇవన్నీ మన మంచి ప్రభుత్వం తీసుకున్న చర్యలు అన్నారు. సచివాలయ సిబ్బంది వెంట జనసేన మహిళ నాయకురాలు దీన కుమారి, లోవ కుమారి, కాలనీవాసులు ఉన్నారు.

## సంక్షోభంలో సంక్షేమం చేపట్టాం

**– ఎంఎల్ఏ ఆనందరావు**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** సంక్షోభంలోను సంక్షేమం సాధించి వందరోజులలోనే అభివృద్ధికి రెక్కలు తొడిగిన కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలన్ని అమలు చేసి ప్రజల మన్నలను పొందిన మంచి ప్రభుత్వం అని అమలాపురం ఎంఎల్ఏ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఉప్పలగుప్తంలో మధుర ప్రతాప్ గృహం వద్ద కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన వందరోజుల పండుగ కార్య క్రమంలో ఆనందరావు పాల్గొని మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులున్నప్పటికి సంక్షోభానికి ఎదురీది, ప్రజలకవసరమైన పనులను వందరోజులలో చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. వందరోజులలో చేపట్టిన అభివృద్ధి పనులను, ప్రణాళికను వివరించారు.త్వరలో పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, అర్బన్ ఏరియాలో రెండుసెంట్లు స్థలాలు ఇవ్వడం జరుగుతుందని, గృహ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.వందరోజుల అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలు అందజేసారు. ఈకార్యక్రమంలో మాజీజడ్‌పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, పెచ్చెట్టి చంద్రమౌళి, మెట్ల రమణబాబు,సర్పంచ్‌కడిమి చిన్నవ రాజుపెయ్యల దుర్గారావు, మధురసత్యనారాయణ,ఆకుల సూర్యనారాయణమూర్తి, రవణం మధు, అరిగెల ముసలయ్య, రాజులపూడి భీముడు, అధికారులు, ప్రభుత్వ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో హస్త కళలు ఒక భాగం

**– కులవృత్తుల నమోదు కార్యక్రమాన్ని డిజిటల్ ఫ్లాట్ ఫారంకి తీసుకురావడం జరిగింది**
**– వార్ధా, మహారాష్ట్ర స్వాలంబి గ్రౌండ్ నందు నిర్వహించిన తొలి వార్షిక కార్యక్రమంలో పాల్గొన్న పిఎం**
**– వర్చువల్ కార్యక్రమం ద్వారా జిల్లా నుంచి పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు**
**– ఎంపీ డి.పురందేశ్వరి**
**– జిల్లా కలెక్టర్ ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మన భారతీయ సంస్కృతితో ముడిపడి వున్న హస్త కళలను కాపాడుకుంటూ ఆ వృత్తుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ప్రోత్సహాన్ని అందించే దిశగా పి ఎం విశ్వకర్మ అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీ దగ్గుబాటి పురాందేశ్వరి, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ మొదటి ఏడాది పురోగతి ప్రారంభ కార్యక్రమంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి స్వాలంబి గ్రౌండ్, వార్ధా, మహారాష్ట్ర నుంచి పాల్గొనడం జరిగింది. జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక జాంపేట ఉమా రామలింగేశ్వర కల్యాణ మండపం నుంచి వర్చువల్ విధానంలో వీక్షించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ దగ్గుబాటి పురందేరేశ్వరి, కలెక్టర్ పి. ప్రశాంతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎం పి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ఆధునిక ఉపకారణాల్లో నైపుణ్యత, అభివృద్ధికి మార్గ సూచికని, నైపుణ్యం తోనే దేశం యొక్క నవనిర్మాణ దిశగా సాధ్యమవుతుందన్నారు. భారతీయ సంస్కృతిలో హస్త కళలు ఒక భాగం అన్నారు.

హస్తం కళలు పై ఆధారపడిన చేతి వృత్తి కళాకారులు ఎదుర్కొనే వారి ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని వారికి ఆయా హస్త కళల్లో నైపుణ్యత తో కూడిన శిక్షణ అందించి లక్ష రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. వంశ పారంపర్యంగా వస్తున్న కుల వృత్తులు మన సంస్కృతితో ముడిపడి ఉండటంతో వాటికి ప్రత్యేక గుర్తింపు తెచ్చే విధంగా గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ కార్యక్రమాల ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విశ్వకర్మ పథకం ద్వారా రూ .500 ఉపకార వేతనం, శిక్షణ పూర్తయిన తర్వాత రూ.15 వేల కిట్స్ అందించడంతో పాటు, బ్యాంకుల ద్వారా లక్ష రూపాయల రుణ సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో 13 హస్త కళలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా కులవృత్తుల ప్రోత్సహించే ఉద్దేశంతో నమోదు కార్యక్రమాన్ని డిజిటల్ ఫ్లాట్ ఫారం కి తీసుకురావడం జరిగిందన్నారు. ఎంపిక కాబడిన ఆయా వృత్తులు వారు పంచాయితీలు ద్వారా నేరుగా జిల్లా కలెక్టర్‌కి అక్కడ నుంచి రాష్ట్ర స్థాయి కమిటీకి తదుపరి బ్యాంకుకు పంపడం జరుగుతుందన్నారు. వీరు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యంతో పాటు ఆన్లైన్ సౌకర్యాన్ని రిజిస్ట్రేషన్ నుంచి బిజినెస్ వరకు జిల్లా స్థాయి కమిటీ ఆద్వర్యంలో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వివిధ వృత్తులకు సంబంధించి 1427 మంది ఎంపిక కాగా వీరిలో 1251 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, దరఖాస్తు చేసుకున్నావారిలో మరో 1209 మంది కొత్తగా పేర్లు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. బి జె పి మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు మాట్లాడుతూ పి ఎం విశ్వకర్మ పథకంలో శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికెట్స్‌ను అందించిరు. లక్ష రూపాయల రుణాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు.

ఈ పథకం ద్వారా శిక్షణ పొందుతున్న చేతి వృత్తి కళాకారులు దినదిన ప్రవర్ధమానం చెంది వ్యాపారులుగా ఎదగాలని కోరుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 5 గురికి ఒక్కొక్కరికి రు. లక్ష రూపాయలు చొప్పున బ్యాంక్ ద్వారా మంజూరు చేసిన రుణాల చెక్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోము వీర్రాజు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డివి ప్రసాద్ , యూనియన్ బ్యాంకు రీజినల్ హెడ్ ఎ.విశ్వేశ్వరరావు, ఎస్బీఐ ఆర్ ఎం శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్మెంట్ జెడి శాంతి, శ్రీ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ముసునూరి సునీల్, డిఎస్డిఓ కొండలరావు, ఓబిసి సతీష్, బి జెపి స్టేట్ ప్రెసిడెంట్ రేలంగి శ్రీదేవి, విశ్వకర్మ ప్రోగ్రాం ఆర్గనైజర్ సత్య సాయి, డి ఆర్ డి ఎ పీడీ – ఎన్ వివిఎస్ మూర్తి, లబ్దిదారులు పాల్గొన్నారు.

## గ్రామాల సరిహద్దులను గుర్తించేందుకు రెవిన్యూ, అటవీ, సర్వే అధికారులు ఉమ్మడి తనిఖీ చేయాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న గ్రామాల సరిహద్దులను గుర్తించేందుకు రెవిన్యూ, అటవీ, సర్వే అధికారులు ఉమ్మడి తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారిని ఎస్ భరణి, అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి, రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని అటవీ సరిహద్దులు గుర్తించేందుకు సర్వే నిర్వహించడం, చెక్ పోస్టులు వద్ద తనిఖీలు, అక్రమ అటవీ జంతువుల రవాణా అరికట్టడం, మడ అడవుల్లో నాటు సారా తయారీ, అక్రమ మద్యం రవాణా నివారణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాన్ని సంరక్షించుకునేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా అడవీని అనుకుని ఉన్న గ్రామాల సరిహద్దులను గుర్తించేందుకు రెవిన్యూ, అటవీ, సర్వే అధికారులు ఉమ్మడి తనిఖీ నిర్వహించి, నివేదిక సమర్పించాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా అటవీ జంతువులు అక్రమ రవాణా జరగకుండా పటిష్టంగా చర్యలు చేపట్టాలన్నారు. మడ అడవులు కేంద్రంగా నాటు సారా తయారీ జరగకుండా నిరంతర ముమ్మర తనిఖీలు చేపట్టాలన్నారు. మడ అడవుల గుండా అక్రమ మద్యం రవాణా చేసే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు .సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఇట్ల కిషోర్, జే సీతారామ రావు, సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి అనూష, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి ఏ.చంద్ర మౌళేశ్వరి, సర్వే, ల్యాండ్ రికార్డ్స్ ఏడి బి.లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇసుకపూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి సపక్ తక్ర అండర్–14, 17 పోటీలకు ఇసుకపూడి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఇరువురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం ఎ.ఎల్. వరప్రసాద్ తెలిపారు. స్థానిక హైస్కూల్లో క్రీడాకారులను శుక్రవారం అభినందించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన డిస్ట్రిక్ స్పోర్ట్ అసోసియేషన్ గ్రౌండ్లో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సపక్ తక్ర అండర్ 14 బాలికల విభాగంలో కన్నేడి పూర్ణ లక్ష్మి ప్రసన్న, అండర్ 17 విభాగంలో నామాడి జ్యోష్నలు అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. క్రీడాకారులకు తర్ఫీదు నిచ్చిన పీడీ బూల చిరంజీవిని, పూర్ణ లక్ష్మి ప్రసన్న, నామాడి జ్యోష్నలను పీఎంసీ చైర్మన్ పల్ల స్వామి నాయుడుతో పాటు పలువురు అభినందించారు. వచ్చే నెల విజయవాడ నందు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొనున్నారన్నారు. సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావు రూ.1,500లు, ఎంపీటీసీ ముత్తాబత్తుల ప్రశాంత్ రూ.వేయి, మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు రూ.3వేలు, పల్ల దుర్గారావు రూ.500లు నగదును రాష్ట్ర స్థాయికి ఎంపికైన పూర్ణ లక్ష్మి ప్రసన్న, జ్యోష్నలకు అందజేశారు.

# బాలు గారి పాటలు వింటూ పెరిగా

**– వర్ధమాన గాయకుడు హనుమాన్**

**అమలాపురం,మేజర్‌న్యూస్:** తనకు చిన్నప్పటి నుంచి బాలసుబ్రహ్మణ్యం పాటలంటే ఇష్టం, ఆయన పాటలు వింటూ స్కూల్‌కి వెడుతూ ఆయన రాగాల్ని మనసుల్లో కూనిరాగాలు తీస్తూ పెరిగానని వర్ధమాన గాయకుడు హనుమాన్ అన్నారు. గురువారం అమలాపురం ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో హనుమాన్ మాట్లాడారు. తాను అమలాపురం మండలం సమనస తన అమ్మమ్మ గ్రామానికి చెందినవాడినని, తన తండ్రి వి.హెచ్. తిరుమలరావు రైల్వేలో పనిచేసి రిటైర్ అయ్యారని, అందువల్ల తను ఎక్కువగా విజయవాడ వాతావరణంలో పెరిగినా కోనసీమ జ్ఞాపకాలు మనసులో మెదులుతుంటాయన్నారు. ఒక సాఫ్ట్‌వేర్ సంస్థలో మేనేజర్ జాబ్ చేస్తోనే సింగర్‌గా నిలదొక్కుకున్నానని హనుమాన్ తెలిపారు.

తను ఆయా నటుల గొంతును అనుకరిస్తూ సందర్భానుసారం పాటలు పడగలనని, అలా అనేక పాటలు పాడి ప్రముఖుల అభిమానం పొందినట్లు హనుమాన్ తెలిపారు. తమను తన బ్యాండ్‌ను అభిమానిస్తూ అనేకమ ంది ప్రోగ్రామ్స్ ఇస్తుండటం వల్ల నిత్యం క్షణం తీరిక లేకుండా ప్రొగ్రాంలు చేస్తున్నామన్నారు. ఇటీవల పాడిన అనేక పాపులర్ గీతాలు ఎంతో మంచిపేరు తెచ్చాయని హనుమాన్ అన్నారు. బాలు గారే నాకు ఆదర్శం అని హనుమాన్ అన్నారు. నేడు గాయకునిగా రాణించటానికి బాలు వద్ద ఎన్నో మెలుకువలు నేర్చుకున్నట్లు హనుమాన్ తెలిపారు. అమలాపురం పట్టణం కొంకాపల్లి ప్రాంతానికి చెందిన వర్ధమాన



గాయకుడు చవటపల్లి హనుమాన్ ఇప్పటివరకు తాను సాఫ్ట్వేర్ ఉద్యోగ పని చేస్తూ, గాయకుడిగా తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం భాషలలో పాటలు పాడడం జరిగిందని అన్నారు. దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్ర మణ్యం తనకు ఆదర్శం ప్రాణం అన్నారు. ఆయన సినిమాలలో పాడిన పాటలను పాడి ఆహూతులను అలరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హనుమాన్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొలకోటి రంగారావు, ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# రైల్వే ఆస్తులు, ప్రయాణికుల భద్రత ఆర్పీఎఫ్ లక్ష్యం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రైల్వే ఆస్తులు, ప్రయాణికుల రక్షణ రైల్వే భద్రతా దళాల లక్ష్యమని రైల్వే పోలీస్ విశ్రాంతి ఉద్యోగి బుద్ధరాజు సత్యనారాయణరాజు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రైల్వే భద్రతాదళాల వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైల్వే ఆస్తులు చట్టం 1966 ప్రకారం నేరాలను శోధించటానికి, అరెస్టు చేయడానికి, విచారించడానికి భద్రతా దళాలకు అధికారం ఉందని అన్నారు. రైల్వే ఆస్తికి సంబంధించిన నేరాలకుగాను నిర్దిష్ట అంశాలను ఎదుర్కోవడానికి, సన్నిహితంగా పనిచేయడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. 1985 సెప్టెంబర్ 20న రాజ్యాంగ సవరణ ద్వారా కొన్ని నియమాలు రూపొందించబడ్డాయని అన్నారు. చట్టబద్ధమైన నిబంధనలు అమలు చేయడానికి గణనీయమైన అధికారం భద్రత దళాలకు ఉందని సత్యనారాయణరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ బందోబస్తుతో వినాయక నిమజ్జనం



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు వినాయక నిమజ్జన సందర్భంలో జరిగిన అల్లర్ల దృష్ట్యా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ ఐదుగురు డిఎస్పీ లు సిఐలు ఎస్సైలు లతో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ఘర్షణలను అదుపు చేసి పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుత పరిస్థితి అదుపులోనే ఉందని ఎటువంటి పుకార్లను నమ్మవద్దని తప్పుడు పుకార్లు పుట్టించి అసత్య ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే పోలీసు తీసుకుని కఠినమైన చర్యకు బాధ్యులవుతారని నరసింహ కిషోర్ తెలియజేశారు. ప్రజలు అధైర్య పడవద్దని ప్రజలకు తోడుగా పోలీసులు ఉన్నారని ప్రజా శ్రేయస్సే పోలీసుల లక్ష్యమని ఎస్పీ నరసింహ కిషోర్ అన్నారు.

# ప్రభుత్వం మారినా కాకినాడ పాలన తీరు మారలేదు

**– సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మారి నాలుగు నెలలు కావస్తున్నా కాకినాడ నగర పాలక సంస్థ పరిపాలనలో ఎటువంటి మార్పు రాలేదని సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. వివేకానంద పార్కు జవహర్ వీధిలోని స్వామి వివేకానంద కాంస్య విగ్రహ ప్రాంగణం ప్రధాన గేటు కరోనా పేరిట మూసేసి మూడేళ్లయ్యిందని పార్కు వేళల ప్రకారం తెరవాలని ఎంతమంది కోరుతున్నా ప్రజలు ఎన్ని విజ్ఞప్తులు చేసినా కుంటి సాకులతో పరిష్కారం లేకుండా యాగీ చేస్తున్నారన్నారు. రక్షిత విక్టోరియా వాటర్ వర్క్స్ కుళాయి చెరువు గ్రౌండ్‌లో నియమ నిబంధనలకు విరుద్ధంగా స్మార్ట్ సిటీ కార్యాలయం సైన్స్ సెంటర్ గోదావరి కళా క్షేత్ర నిర్మాణం చేశారని చెరువు ఈశాన్యం కప్పెట్టి వాస్తు విరుద్ధంగా అతిఎత్తైన స్కేటింగ్ షెల్టర్ నిర్మించారని పార్కును, వాటర్ వర్క్స్‌ను నిర్లక్ష్యం చేశారన్నారు. స్కేటింగ్ రింక్ గేటు నుండి పార్కు లోపలికి వెళ్లాలంటే ఇరుకు మార్గంలో తెల్లవారుఝామున సాయంత్రం రాత్రి వేళల్లో మహిళలకు, వృద్ధులకు తీవ్ర ఇబ్బందిగా పేర్కొన్నారు. వృద్ధులు పశువుల ఆసుపత్రి గేటు మీదుగా వెళ్ళడానికి చుట్టూ తిరిగి లోపలికి మరింత దూరం వెళ్ళి కూర్చోవాలంటే మోకాళ్ళ కీళ్ళ నొప్పులతో వెళ్ళలేకపోతున్నారన్నారు. స్కేటింగ్ రింక్ గోదావరి కళాక్షేత్రం సైన్స్ సెంటర్ స్మార్ట్ సిటీ కార్యాలయం ప్రాంగాణాలకు ప్రహారీలు నిర్మించకుండా పార్కు లోపలికి వాటర్ వర్క్స్ ఆవరణలోకి బయటి మార్గాల నుండి ప్రవేశం లేకుండా చేయాల్సిన బాధ్యతను పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. మద్యం సేవించేవారు మాదక ద్రవ్యాలు గుట్కా గంజాయి బ్యాచ్ ఇక్కడ ఎక్కువగా సేద తీరుతున్న దుస్థితి



వుందన్నారు. పార్కు బయట సైకిల్ ట్రాక్ వృధా కావడం వలన ఆనుకుని వున్న ప్లాట్‌ఫారం కొరగాకుండా తయారయ్యిందన్నారు. సైకిల్ ట్రాక్ మీద పాదచారులు నడుస్తున్నారని, రోడ్డు ఇరుకుగా మారి పార్కింగ్ వెసులుబాటు లేక ఎదురు వీధుల్లో ఇండ్ల ముంగిట చేస్తున్న పార్కింగ్ వలన ఇబ్బం దులు పెరిగాయన్నారు.

పిఠాపురం రోడ్డులో ఎస్‌పి కార్యాలయం జంక్షన్ నుండి నాగమల్లి తోట జంక్షన్ వరకు వున్న సైకిల్ ట్రాక్ గొట్టాలు పూర్తిగా తీసివేయడం వలన ట్రాఫిక్ సౌలభ్యం ఏర్పడిందన్నారు. అదే రీతిగా వివేకా పార్కు మూడు వైపులా సైకిల్ ట్రాక్ గొట్టాలు రోడ్డు మీద అమర్చిన 3 అంగుళాల ఎత్తు సిమెంట్ రాళ్ళు తొలగిస్తే పార్కింగ్ ప్రయోజనం వుంటుందన్నారు. స్వామి వివేకానంద కాంస్య విగ్రహం వద్ద ఫ్లడ్ లైట్లు వేయకుండా ట్యూబ్ లైట్లతో కాలక్షేపం చేయడం గేటు వద్ద గ్లోసైన్ బోర్డు ఏర్పాటు లేకపోవడం విగ్రహ షెల్టర్ కట్టడానికి పెయింటింగ్స్ లేకుండా నాచుపట్టించడం దురదృష్టకరంగా వుందన్నారు.

బడ్డీ యాజమానుల శ్రమ దానంతో కుళాయి చెరువు విశాల ఆవరణ బాగుపడి వెలుగులోకి రావడం స్వామి వివేకానంద కాంస్య విగ్రహం ఏర్పాటుతో వివేకానంద పార్కు ఆవిర్భావం చెందడం ద్వారా అభివృద్ధి చెంది పలు అవార్డులు స్మార్ట్ సిటీ నిధులు దక్కగా, ప్రగతికి ప్రతీకగా నిలిచిన స్వామి వివేకానంద విగ్రహానికి ఎటువంటి గౌరవం లేకపోవడం చోద్యంగా వుందన్నారు. వివేకా జయంతి, వర్ధంతి; స్వాతంత్ర్య దినోత్సవం రిపబ్లిక్ డే అమెరికా ప్రసంగం వంటి రోజుల్లో అధికారులు గేట్లు తెరవకపోవడం వలన స్కూలు విద్యార్థులు పార్కు గోడలు ఎక్కి లోపలికి వెళ్లాల్సిన దుస్థితి వుందన్నారు. ప్రభుత్వం మారినా స్థానిక పరిపాలనలో మార్పు రాకపోవడం తగదన్నారు. పార్కు దక్షిణం వైపున బాదంవారి వీధిలో కరెంటు ఆఫీస్ ప్రక్కన పార్కు గేటు తీయకపోవడం వలన తీవ్ర సమస్యలు ఉన్నాయన్నారు. మద్యం సేవించేవారితో రక్షణ లేకుండా తయారవ్వడం వలన సూర్యారావుపేట త్రిపురసుందరీ అగ్రహారం ప్రాంత కుటుంబాలు మనోవేదన చెందుతున్న దుస్థితి వుందన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే కార్పోరేషన్ పాలనలో మార్పు తీసుకురావాల్సిన బాధ్యత వుందన్నారు. లేని పక్షంలో సమస్య చిన్నదైనా జరుగుతున్న నిర్లక్ష్య ధోరణులను ఎదుర్కొ నేందుకు ప్రజాహిత నిరాహార దీక్ష చేయడం తప్పనిసరి అవుతుందన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో కూటమి ముందంజ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులలో అందించిన పాలనకు వందనం చెప్పక తప్పదు అని టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్‌బాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక పంచాయతీ సచివాలయం పరిధిలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు పుట్టి రమేష్‌బాబు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మంద సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సచివాలయ సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టికర్స్ అంటించి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా 100 రోజుల్లో జరిగిన మంచి ఇంటి ఇంటికి వెళ్లి 1. మెగా డిఎస్‌సి భర్తీ, 2. పేదలకు 5 రూపాయలకే భోజనం అన్న క్యాంటిన్, 3. పింఛన్ 1000 రూపాయలు పెంచి 4000 రూపాయల పెన్షన్ పంపిణి 4.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు 5. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్కటవ తారీఖున జీతాలు 5. విజయవాడ నగరం లో వరదలు వచ్చినపుడు సమర్థవంతంగా పనిచేయడం మొదలగు వివరాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్‌బాబు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ, ఉద్యోగ పోస్టుల భర్తీని చెప్పట్టడం, అనేక అభివృద్ధి కార్యక్రమాలను చెప్పట్టడం జరిగింది అని, త్వరలోనే ఎన్నికల ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం మిగిలి వున్నా సంక్షేమ పధకాలను చేపట్టడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలూరి వెంకన్న, విఆర్‌ఓ, మహిళా పోలీస్, ఏఎన్‌యం, సచివాలయ సిబ్బంది, టీడీపీ మండల నాయకులు, జనసేన నాయకులు పాల్గొనడం జరిగింది.

## జడ్డంగి ఎస్సైగా చిన్నబాబు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** జడ్డంగి సబ్ ఇన్స్పెక్టర్‌గా చిన్నబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్ ఐ గా విధులు నిర్వహించిన రఘునాథరావు జగ్గంపేట ఎస్సైగా సాధారణ బదిలీపై వెళ్లారు. కృష్ణా జిల్లాకు చెందిన చిన్న బాబు ఇప్పటివరకు కాకినాడ టూ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహించి సాధారణ బదిలీ పై ఇక్కడికి వచ్చారు. ఈయనకు స్థానిక సిబ్బంది పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎస్ ఐ చిన్న బాబు రాజవమ్మంగి సర్కిల్ కు వచ్చి స్థానిక సీఐ ఎన్ సన్యాసి నాయుడును మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ స్టేషన్ పరిధి లోని అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే ఎంతటి వారి పైన అయినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చ రించారు. సారాయి, గంజాయి పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. స్టేషన్ పరిధిలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతున్నారు.

## జడ్డంగిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం అధికారులు నిర్వహించారు. మండల స్పెషల్ అధికారి జాన్ రాజు, ఎం ఈ ఓ కే వి వి సత్యనారాయణ దొర ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో చేపట్టిన పనులను, ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు.అలానే కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డిఎస్సీలో 16, 437 ఉపాధ్యాయ పోస్టులు బర్తిచేపట్టడం, పింఛన్ ఒకేసారి 1000 పెంచి 4000 లబ్ధిదారుడికి ఒకటో తారీఖున ఉదయాన్నే అందజేయడం,ప్రతి నెల ఒకటో తారీకున ఉద్యోగుకి జీతాలు అందజేయడం, ?5 తోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లు పున ప్రారంభం, ల్యాండ్ టైటింగ్ యాక్ట్ రద్దుపరిచి ప్రజల ఆస్తికి భద్రత కల్పించడం, ఇటీవల వరదలతో విజయవాడ అతలా కుతల మవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 రోజుల పాటు బస్సులోనే ఉండి నిద్ర హారాలు మర్చి ప్రజలకు అండగా నిలవడం చారిత్రక ఘట్టం. ఇలా 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు అధికారులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పావని, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జి తేజశ్రీ,మహిళా పోలీస్ నాగమణి తదితర సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## వృద్ధులలో అల్జీమర్స్ సహజం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** జీవిత చరమాంకంలో ప్రశాంత జీవనం గడపాల్సిన పలువురు వృద్ధులు అల్జీమర్స్ వ్యాధితో బాధపడుతు న్నారని ఆ వయసులో ఇది సర్వసాధారణమని పీఎంపీ వైద్యులు కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మెదడులోని జీవకణాలలో ఉండే అతి సూక్ష్మ పిలమెంట్లు ఒకదానితో ఒకటి పెనవేసుకుపోవడం వలన ఈ వ్యాధి వస్తుంది అని అన్నారు. ఈ మతిమరుపు వ్యాధి స్త్రీలలో అధికమన్నారు. పాత జ్ఞాపకాలు గుర్తు ఉంటాయి గానీ కొత్తవి మరచిపోతారని అన్నారు. దీని నివారణకుగాను రోజు వ్యాయామం చేయాలని, ఏదో ఒక వ్యాపకాన్ని కల్పించుకోవాలని కుమార్ యాదవ్ తెలిపారు. అనంతరం బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్,బుద్ధరాజుసత్యనారాయణ రాజు, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాహనచోదకులు రక్షణ కొరకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ద్విచక్ర వాహనాలను నడిపేవారు, వెనుక సీటుపై ప్రయానించే వ్యక్తులు రక్షణ కొరకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ సంయుక్తంగా జిల్లా అధికారులతో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించి జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల కనుగుణంగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి ద్విచక్రవాహనాలను నడిపేవారు, వెనుక సీటుపై ప్రయాణించే వ్యక్తులు విధిగా హెల్మెట్ ధరించాలని ప్రజలను కోరుతూ, ఈ నిబంధనను ఉల్లంఘించే వారు మోటారు వాహనాల చట్ట ప్రకారం జరిమానా, నిర్దిష్ట కాలం వరకూ డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్‌లను ఎదుర్కొనవలసి ఉంటుందని స్పష్టంచేశారు. ద్విచక్ర వాహనచోదకుల ప్రాణ రక్షణ కొరకు ఏర్పాటు చేసిన ఈ నిబంధనల మౌలిక స్ఫూర్తిని ప్రజలందరూ గుర్తించి ఆచరణ ద్వారా సహకరించాలని, హెల్మెట్ అసౌకర్యమనే నిర్లక్ష్యంతో విలువైన ప్రాణాలను ఫణంగా పెట్టవద్దని కలెక్టర్ కోరారు. హెల్మెట్ ధారణ నిబంధనలను జిల్లాలో పట్టిషంగా అమలు చేయాలని ఆయన రవాణా, పోలీస్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలోని నేషనల్, స్టేట్ హైవేలపై దీపాలు లేని జంక్షన్లు, అప్రోచ్ రోడ్ల వద్ద ప్రమాదాలు జరుగుతున్నందున వాటి వద్ద కాషన్ లైట్లు, హైమాస్ట్ లైటింగ్, వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని హైవే అథారిటీస్ అధికారులను కోరారు. అలాగే ఎన్‌హెచ్-216 పై కత్తిపూడి- కాకినాడ మధ్య సిమ్మెంట్ రోడ్ పై ప్రమాదాలకు కారణమౌతున్న గోతులను సరిచేయాలని ఆయన కోరారు. 216 జాతీయ రహదారిపై అక్రమల తొలగింపుకు ఎన్‌హెచ్ అధికారులు కోరారు. కాకినాడ నగరంలో సర్పవరం, నాగమల్లి జంక్షన్ల వద్ద ఫ్రీ లెఫ్ మల్లింపు వద్ద స్ప్రింగ్ పోస్టులు, 33 ప్రధాన కూడళ్ల వద్ద వేగ నియంత్రణకు రంబుల్ స్ట్రిప్స్ విత్ పెయింటింగ్, జగన్నాధపురం బ్రిడ్జి అప్రోచ్ రోడ్లలో సేఫ్టీ సిస్టమ్స్ ఏర్పాటుకు కమిటీ ఆమోదం తెలిపింది. నగరంలో 5 ప్రాంతాల్లో రోడ్లపై అవరోధంగా ఉన్న విద్యుత్ స్థంబాలను ప్రక్కకు తరలింపుకు కలెక్టర్ ఆదేశించారు. జడ్పి సెంటర్, అన్నమ్మ ఘాటీల వద్ద బస్ షెల్టర్ల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆర్టిసీ, మున్సిపల్ అధికారులను ఆయన కోరారు. అలాగే జగన్నాధపురం బ్రిడ్జి, కల్పన సెంటర్ల వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ జి.కాంతు, డిటిసి ఏ.మోహన్, ఎన్‌హెచ్ పిడి సురేంద్రనాద్, ఎన్‌హెచ్ ఈఈ రమేష్ కుమార్, ఆర్ఎం ఆర్టిసి శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ జె.నరశింహనాయక్, మున్సిపల్, పంచాయితీ, రవాణా, పోలీస్ తదితర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 57 లక్షల పనిదినాలు లక్ష్యం

**– పీడీ ఎస్.మధుసూధనరావు**



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024-25 సంవత్సరానికి సంబంధించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 57 లక్షల పనిదినాలను పూర్తి చేసేం దుకు లక్ష్యంగా నిర్ణయించినట్లు ఉపాధి హామీ పథకం పీడీ ఎస్.మధు సూధనరావు అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపీడీఓ వి.సరోవర్ అధ్యక్షతన 16వ ఉపాధి హామీ సోషల్ ఆడిట్ ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదనరావు విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటి వరకు 79 శాతం మేర 44.02 లక్షల పనిదినాలను పూర్తి చేశామన్నారు. ఈ పనులకు సంబంధించి మొత్తం రూ.156 కోట్లు కాగా ఇప్పటి రూ.130 కోట్లు వేతన రూపంలో ఉపాధి కూలీలకు చెల్లించామన్నారు. మెటీరియల్స్ నిమిత్తం రూ.27 కోట్లు ఖర్చు చేశామన్నారు. 1.64 లక్షలు కుటుంబాలు వంద రోజులు పనులు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 2,285 కుటుంబాల వారు మాత్రమే 100 రోజులు పూర్తి చేశారన్నారు. 562 మంది కుటుంబాలు 100 రోజులు పనిని మల్కిపురం మండలం పూర్తి చేసి జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. కేవలం 11 కుటుంబాలు మాత్రమే 100 రోజులు పనులు చేసి అమలాపురం ఆఖరిలో ఉందన్నారు. అనంతరం ఎంపీడీఓ సరోవర్ మాట్లాడుతూ 2023-24కు మండలంలో ఉపాధి పనులకు సంబంధించి 774 పనులు చేపట్టగా మెటీరియల్ వర్కులు 19, గోకులం శాల ఒకటి పూర్తి చేశామన్నారు. కూలీలకు వేతనాల రూపంలో రూ.7,49,89,836లను చెల్లించామన్నారు. మెటీరియల్ కు రూ.2.22 కోట్లు చెల్లించామన్నారు. సోషల్ ఆడిట్కు సంబంధించి రూ.7,004లు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు బకాయి పడ్డారన్నారు. వీరి వద్ద నుండి సొమ్ములను రికవరీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఏపీఓ ఎ.వెంకట కృష్ణ. ఎంపీటీసీల మండల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపీటీసీ మట్టా పార్వతి, స్టేట్ రిసోర్స్ పర్సన్ ఎస్.మాధవ్, జిల్లా విజిలెన్స్ అధికారి కర్రి భీమేశ్వరరావు, అంబుడ్స్మెన్ ఎ.వి.శ్రీనివాస్, డీఆర్పీలు పాల్గొన్నారు.

## మండలస్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా ఎంపికలు




**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** రౌతులపూడి మండలం ఏం మల్లవరం గురుకుల పాఠశాలలో మండల స్థాయి క్రీడా ఎంపికలు శుక్రవారం నిర్వహించారు.స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్నాయని ఎంఈఓ గాడి కొండబాబు తెలిపారు. మండల స్థాయిలో అండర్ 14 మరియు 17 బాలుర విభాగాలలో ఏడు క్రీడా అంశాలైనటువంటి అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్, చదరంగము,వాలీబాల్, కబడ్డీ, ఖో -ఖో,యోగ లలో ఎంపికలు నిర్వహించడం జరిగిందన్నారు.క్రీడ విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి.విజయ్ తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు గంటిమల్ల రాజ్యలక్ష్మి, ఎంపీడీవో ప్రేమ సాగర్ ,మాజీ సర్పంచ్ పైలా సాంబశివరావు, పైల రామకృష్ణ, లెక్కల రాము,గవిరెడ్డి గురునాథం,సోమరౌతు మౌళి, పీఈటి మాస్టర్ బర్రె రాజేశ్వరరావు మండలంలో ఉన్నటువంటి స్కూల్లో ప్రధానోపాధ్యా యులు,మండల వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ గ్రామ నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


## బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించాలి

**– ఏలూరు రేంజ్ ఐ.జీ అశోక్ కుమార్**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** సాధారణ తనిఖీల్లో భాగంగా ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి అశోక్ కుమార్ కొత్తపేట పోలీస్ స్టేషన్ ను శు క్రవారం పరిశీలించారు.స్టేషన్ స్థితిగతులను అడిగి తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా రికార్డులు, రిసెప్షన్,స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం,బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించి వాటి పరిష్కారానికి త్వరగతిన కృషి చేసి బాధితులకు న్యాయం చేయాలని ఎస్సై జి.సురేంద్రకు సూచించారు.అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.ఆయన వెంట జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు,రావులపాలెంటౌన్‌సి.ఐజేమ్స్‌రత్నప్రసాద్ పాల్గొన్నారు.

## పేదలకు పట్టెడు అన్నం పెట్టేందుకే అన్న క్యాంటీన్ ప్రారంభం..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** పేదలకు పట్టడం అన్నం పెట్టేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి అన్న క్యాంటీన్ ప్రారంభించారని ప్రత్తిపాడు శాసనసభ్యులు వరపులు స్వచ్ఛ ప్రభ రాజా అన్నారు. శుక్రవారం ఏలేశ్వరం నగర్ పంచాయతీ పరిధిలో మార్కెట్లో గల అన్న క్యాంటీన్ ను పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలను విస్మరించారని 9 ఏళ్ల పాటు నిర్విరామంగా కొనసాగిన అన్న క్యాంటీన్లు వైకాపా ప్రభుత్వంలో మరుగున పడ్డాయి అన్నారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు డొక్కా సీతమ్మ క్యాంటీన్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఆశయ సాధన కోసం పేదలంతా అన్నగాంటీన్ను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు. నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేతలంతా కలిసి అన్న క్యాంటీన్లో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఒరుపులు తమ్మయ్య బాబు, మోది నారాయణస్వామి, కౌన్సిలర్లు నగర పంచాయతీ కార్యాలయం సిబ్బందిపాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధికి రెక్కలు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తూ, అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని,ఆంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ యువజన నాయకులు పాటి సంపత్ కుమార్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలంలోని ఎటపాక పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్ కార వెంకటేశ్వర్లు మరియు సెక్రటరీ పద్మావతి అధ్యక్షతన మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పాటి సంపత్ కుమార్ మరియు ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా మరియు అభివృద్ధి 'ఇది మంచి ప్రభుత్వం' అనే పేరుతో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు మరియు పాటి సంపత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ వంద రోజుల్లో సాధించిన సంక్షేమ మరియు అభివృద్ధి గురించి తెలపడం జరిగింది. మొదటిగా 3000 పెన్షన్‌ని 4000గా చేసి ముందుగా ఇస్తానన్న మూడు నెలల పెన్షన్ ని కలిపి ఒకేసారి 7000 రూపాయలు ఇచ్చి దేశ చరిత్రలోనే ఇది మొదటిసారిగా నిలిచారు. మెగా డియస్సి 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ప్రజల కంటికి నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, స్థానిక సంస్థలకు రూ.1,452 కోట్లు నిధులు మంజూరు చేసి నిర్వీర్యం అయిన పంచాయతీలకు తిరిగి ప్రాణం పోశారు. ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయితీలను ఒక తాటి మీదకు తెచ్చి ఒకేసారి గ్రామ సభ నిర్వహించి రికార్డ్ సృష్టించారు. 5 రూపాయలకే అన్నం పెట్టే 100 అన్నకాంటిన్లు ప్రారంభించారు అని అన్నారు. దీనికి సంభందించిన ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను పంచాయితీ సిబ్బంది కూటమి నాయకులు కలిపి ఇంటింటికి స్టికర్స్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమములో దుద్దుకూరు రాము, దాడి ప్రవీణ్, పాలడుగు నవీన్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్, వార్డు మెంబర్ కరుణ, సచివాలయం సిబ్బంది యర్రయ్య, వెల్ఫేర్ డిపార్ట్మెంట్స్ నాగమణి, కంప్యూటర్ ఆపరేటర్ కిరణ్, మువ్వ సందీప్, అనుగోజు శ్రావణ్, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పరిపూర్ణ ఆరోగ్యానికి యోగ ఒక సాధనం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పరిపూర్ణ ఆరోగ్యానికి యోగ తప్పక చేయాలని శ్రీనివాస్ చౌదరి అన్నారు. విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాస్ చౌదరి శుక్రవారం మండలంలోని మహేంద్రవాడ గ్రామంలో ఎంపీపీ యూపీ స్కూల్ విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. సందర్భంగా శ్రీనివాస్‌తో మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగ తప్పనిసరిగా చేయాలని సాత్విక ఆహారమే తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శేషు కుమార్, ఉపాధ్యాయులు జి. ముని రెడ్డి, తాడి గణపతి, కృపానందం తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి ఎస్ఐగా నరసింహమూర్తి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి సబ్ ఇన్స్పెక్టర్‌గా నరసింహ మూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రమైన పాడేరు ఎస్ బి ఇన్స్పెక్టర్ గా పని చేస్తూ సాధారణ బదిలీ పై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్ ఐ గా విధులు నిర్వహించిన ఎస్ ఐ వెంకయ్య పాడేరు ఎస్ బి ఇన్స్పెక్టర్ గాసాధారణ బదిలీ పై వెళ్లారు. స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఎంతటి వారి పైనైనా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై నరసింహ మూర్తి హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి రవాణా అరికట్టడం జరుగుతుందన్నారు. మావోయిస్టు మాసోత్సవాల సందర్భంగా స్టేషన్ పరిధిలోని సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టుల వద్ద గట్టి బందోస్తు నిర్వహించను న్నట్లు ఆయన తెలిపారు. సారాయి తయారు చేసిన క్రయ విక్రయాలు నిర్వహించిన రవాణా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై నరసింహ మూర్తి హెచ్చరించారు. రేపటి నుండి వాహన తనిఖీలు ముమ్మరంగా చేపడతామని డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు లేకపోయినా హెల్మెట్ ధరించకపోయినా, మైనర్లకు వాహనాలు ఇచ్చిన తగిన జర్మానా విధించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# క్లీన్ పెరవలి.. గ్రీన్ పెరవలిపై ఇంటింటి ప్రచారం

**-పర్యావరణాన్ని కాపాడుదాం.. ప్రపంచాన్ని రక్షిద్దాం నినాదంతో**
**- ఆర్యవైశ్య సేవాసంఘం, స్కూల్ యాజమాన్యాలు, లైన్స్ క్లబ్, వశిష్ట వినియోగదారుల సంఘం, గ్రామస్తుల సహకారం**




**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ ఆలోచనలు, ఆశయాలు, ఆయన ఇచ్చినపిలుపుమేరకు మండల కేంద్రమైన పెరవలి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడానికి "క్లీన్ పెరవలి.. గ్రీన్ పెరవలి"గా మార్చడానికి నడుము కట్టి పెరవలి గ్రామపంచాయతీతో సమన్వయంగా పనిచేస్తూ "పర్యావరణాన్ని కాపాడుదాం... ప్రపంచాన్ని రక్షిద్దాం" అనే నినాదంతో ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు, వశిష్ట వినియోదారుల సంఘం పెరవలి మండలం సభ్యులు, పెరవలి మండలం లైన్స్ క్లబ్ సభ్యులు, కలిపి ఒక ఉద్యమరూపంలో పెరవలి గ్రామంలో ఇంటింటికి ప్రచారం అనే కార్యక్రమాన్ని సెప్టెంబర్ 22వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు వశిష్ట స్కూల్ నిర్వాహకులు ఓలేటి నారాయణరావు, ఆర్యవైశ్య సేవా సంఘం సెక్రటరీ గుడివాడ బాలకృష్ణ, పెరవలి మండలం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోలా సీతయ్య నాయుడు, వశిష్ట వినియోగదారుల సంఘం పెరవలి మండలం కన్వీనర్ సలాది ఉదయభాస్కరరావు, రెడ్ రోజ్ స్కూల్ కరస్పాండెంట్ బట్నం రవిబాబు, నిర్మల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ దేవిడ్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు. సెప్టెంబర్ 20వ తేదీ శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 22 వ తేదీ ఆదివారం పెరవలి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి వ్యక్తికి కరపత్రాల ద్వారా మండల కేంద్రమైన పెరవలి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి రూపకల్పన చేసిన క్లీన్ పెరవలి ..గ్రీన్ పెరవలి అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేస్తామని దీనికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమానికి వెన్నుదన్నుగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం తర్వాత పెరవలిలో 16 నెంబర్ జాతీయ రహదారి సెంటర్లో అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద మానవహారం ఏర్పాటుచేసి ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలియ చేస్తామని వారు అన్నారు. త్వరలో ఒక తేదీ నిర్ణయించి గ్రామంలో ప్లాస్టిక్ రహిత పెరవలిగా మార్చడానికి ప్రతి ఇంటికి ఉచితంగా ఒక చేతి సంచిని అందజేసే కార్యక్రమం చేపట్టమని నిడదవోలు శాసన సభ్యులు ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక శాఖామంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా త్వరలో ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు తెలియజేశారు.రోగాలకు కారణం అపరిశుభ్రత..కావున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం అన్నారు, ప్లాస్టిక్ కవర్లు వాడకండి.. రేపటి తరం కొరకు పర్యావరణాన్ని రక్షించండి, చెట్లునాటుదాం.పచ్చదనాన్ని పెంచుదాం, రోడ్లపై చెత్త వేయకండి.

డస్ట్ బిన్ ఉపయోగించండి, నాగరిక ఆంధ్ర ప్రదేశ్- ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుదాం.. కలిసి రండి..కదలిరండి అని పిలుపిచ్చారు. మా ఈ ప్రయత్నానికి పెరవలి గ్రామ సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్ సెక్రటరీ ఆకుల లక్ష్మీనారాయణ లు ఇద్దరు వెన్నుదన్నుగా ఉండి సలహాలు సూచనలు ఇస్తున్నారని వారికి కృతజ్ఞతలు అని తెలియజేశారు.అంతిమంగా పెరవలి గ్రామాన్ని స్వచ్ఛత పరిశుభ్రత కూడిన గ్రామంగా చేయాలని తమ అందరి లక్ష్యమని దీనికి గ్రామంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.

## ఇంటింటా మంచి ప్రభుత్వానికి శ్రీకారం

**- వాడ వాడల విస్తృత ప్రచారం**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. గత వంద రోజులు కాలంలో ప్రభుత్వపరంగా చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ శుక్రవారం విస్తృత ప్రచారం చేపట్టింది. అందులో భాగంగా టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు, సచివాలయ, వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరిస్తూ కరపత్రాలను గోడలపై అతికిస్తున్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా 20వ తేదీ నుండి 26వ తేదీ వరకూ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాతి బుజ్జి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రతీ గ్రామంలో సచివాలయ సిబ్బంది వారికి కేటాయించిన గృహాలకు వెళ్ళి, ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం మెగా డిఎస్సీ ద్వారా 16,437 ఉపాధ్యాయ పోస్ట్ ల భర్తీని చేపట్టడం, వెయ్యి రూపాయల సామాజిక పెన్షన్ల పెంపు, ఒకటో తేదీన ఉద్యోగుల జీతాల చెల్లింపు, అన్నదాతలకు 1674 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లింపు, 1452 కోట్లు స్థానిక సంస్థలకు విడుదల, 175 అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, విజయవాడ వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సేవలు తదితర అంశాలను ప్రతీ కుటుంబానికీ వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం గోడ పత్రికలను అంటించి, కరపత్రాల ద్వారా వివరిస్తారని తెలిపారు. గ్రామానికీ ఒక మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించారు. నియోజకవర్గంలో శాసనసభ్యులు బండారు సత్యానందరావు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు సిబ్బందితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ మెర్ల శ్రీరామచంద్రమూర్తి,ఈవోపీఆర్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా రంగంలో రాణించినప్పుడే యువత ఉజ్వల భవిష్యత్తు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** క్రీడా రంగంలో రాణించినప్పుడే యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకునేవాళ్ళు అవుతారని జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి పేర్కొన్నారు.సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళశాల గ్రౌండ్ నందు మండల స్థాయి స్కూల్ పెడరేషన్ ఆటల పోటీలను బాబు శుక్రవారం ప్రారంభించారు.రెండు రోజుల పాటు జరిగే ఆటల పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీ బాల్ వివిధ క్రీడా పోటీలను తుమ్మల బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ..ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు.. వైస్ చైర్మన్ గోకిన సునేత్రా దేవి.. బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ విత్తనాల వెంకట రమణ, పట్టణ టీడీపీ అధ్యక్షులు అడబాల కుమారస్వామి ,జనసేన అధ్యక్షులు సరోజ వాసు.. బడుగు శ్రీకాంత్, కౌన్సిలర్ లు బలుసు వాసు, పాలిక కుసుమ చంటిబాబు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, భీమేశ్వర ఆలయం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ . వల్లూరి దొరబాబు గోలి దొరబాబు, కోటిపల్లి శ్రీనివాసరావు,,పిట్టా జానకిరామయ్య, మండల విద్యాశాఖాధికారిలుశివరామకృష్ణ..పుల్లయ్య.విద్యార్థుల,పీఈటీలు పాల్గొన్నారు.

## కానూరు పంచాయతీ వద్ద ఎలుకల మందు పంపిణీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం కానూరు పంచాయతీ కార్యాలయం వద్ద సెప్టెంబర్ 20వ తేదీ శుక్రవారం రైతులకు ఎలుకల మందు పంపిణీ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ భావన మధు పూర్ణ చందు ,ఉప సర్పంచ్ అనపర్తి నరసింహారావు, వార్డ్ మెంబర్ బూరుగుపల్లి రాజు జనసేన నాయకుడు పెనుగుర్తి నాగరాజు , కోలా సితయ్య నాయుడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైభవలక్ష్మి వ్రతం




**అనపర్తి, మేజర్ న్యూస్ :** అనపర్తి గ్రామానికి సత్తి శ్రీనివాస రెడ్డి చంద్రకళ ల చేతుల మీదుగా వైభవలక్ష్మి వ్రత పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వేదాంతం భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు పూజా కార్యక్రమం నిర్వహించారు. వ్రత పూజా విశేషాన్ని వివరించారు. లక్ష్మీ కటాక్షం పొందాలి అనుకునే వారు ఈ వైభవలక్ష్మి వ్రతాన్ని నాలుగు లేదా ఆరు లేదా ఎనిమిది లేదా తొమ్మిది లేదా 11 లేదా 21 లక్ష్మీ వారాలు కానీ లేదా శుక్రవారం చేసుకోవచ్చన్నారు.వైభవలక్ష్మి వ్రతం చేసేవారు ముం దుగా విఘ్నేశ్వర పూజ చేసి లక్ష్మీదేవి ప్రతిమను పంచామృతములతో అభిషేకించి శ్రీ చక్రమునకు కుంకుమ పూజ చేసి కథ చెప్పుకొని అక్షంతలు శిరస్సునభావించి వారికి వైభవలక్ష్మి వ్రత పుస్తకముతో పాటు పసుపు కుంకుమలు, గాజులు, నూతన వస్త్రములు, ఇచ్చి ఉద్యాపన చేయాలన్నారు. బాల బాలికలు ఈ వ్రతం చేయడం వలన విద్యాబుద్ధులు భవిష్యత్తుకు బంగారు బాట అవుతుందన్నారు . పెండ్లి కాని కన్యలు చేయడం వలన చక్కటి సంబంధాలు వచ్చి వివాహాలు సంబంధాలు ఏర్పడతాయి అన్నారు. వివాహితులు ఈ వ్రతం చేయడం వలన కుటుంబ శాంతి సుఖ సౌభాగ్యాలు ససంతానము కలుగుతాయి. కష్టాలలో ఉన్నవారు ఈ వ్రతం చేయడం వలన కష్టాలు తీరి సుఖశాంతులు కలుగుతాయి. సకల ఐశ్వర్య వంతులు అవుతారని వివరించారు. నల్లమిల్లి రామారెడ్డి పద్మావతి దంపతులు. టి సుబ్బారెడ్డి పార్వతి దంపతులు,తేతల శ్రీనివాస రెడ్డి పార్వతి దంపతులు, సత్తి సుధాకర్ రెడ్డి బృందావతి దంపతులు. ఎస్ టి ఎన్ వి రామారెడ్డి కుమారి రమ్య దంపతులు, మల్లిడి సందీప్ రెడ్డి దివ్య దంపతులు, పలువురు పుణ్య దంపతులతో పాటు వివిధ రంగాల చెందిన ప్రముఖులు వైభవలక్ష్మి అమ్మవారి కల శ సందర్శించి, అమ్మవారిని దర్శించుకున్నారు.

# అభివృద్ధి పథంలో కూటమి ప్రభుత్వం



కాకినాడ, మేజర్ న్యూస్ : టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం సమన్వయంతో అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండు కళ్ళుగా దూసుకుపోతుందని రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఆర్థికంగా ఒడిదుడుకులలో ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడానికి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కడుపు నింపడం కోసం 100 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించారని, నేడు మరో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నారని అన్నారు. సామాజిక పెన్షన్లు గతంలో 3000 ఉంటే కూటమి ప్రభుత్వం 4 వేల రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు గతంలో 3000 పెన్షన్ ఇస్తే ఇప్పుడు 6,000 ఇస్తుందని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారని, రైతులకు ధాన్యం బకాయిల కింద రూ.1,674 కోట్లు విడుదల చేశారని అన్నారు. 16,437 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారని అన్నారు. వచ్చే దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కూడా ప్రారంభించనుందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐదు శాఖలపై పట్టు సాధించి మంచి చేసి జనాలకు చూపించాలని పట్టుదలతో పనిచేస్తున్నారని అన్నారు. ఒకేరోజు 13,326 పంచాయతీలకు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందారని అడబాల తెలిపారు. సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంతి ఉద్యోగస్తులకు ఒకటనే జీతాలు, పెన్షన్లు అందుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో ఎస్.శ్రీనగేష్, ప్రసాద్ నాయుడు, సత్యనారాయణ, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ



కొవ్వూరు, మేజర్ న్యూస్ : పట్టణంలోని వినాయక నిమజ్జన సందర్భంగా గురువారం రాత్రి రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే పట్టణంలోని రాజీ కాలనీకి చెందిన వినాయక విగ్రహ నిమజ్జనోత్సవం శ్రీరామ కాలనీలోకి ప్రవేశించగానే ఒక వర్గం యువకులు మరో వర్గంపై దాడికి తెగబడ్డారు. ఇటీవల అదే కాలనీకి చెందిన వినాయక విగ్రహం ఊరేగింపులో రెండు కాలనీలకు చెందిన యువకుల మధ్య ఘర్షణ జరిగినట్లు స్థానికులు తెలిపారు. కాగా గురువారం రాత్రి జరిగిన దాడిలో ఒకరిపై ఒకరు విచక్షణ రహితంగా రాళ్లు రువ్వుకున్నారు. ఈ ఘటనలో యువకులకు,పోలీసులకు గాయాలయ్యాయి. పట్టణ సీఐ పి.విశ్వం ఇరువర్గాలను శాంతింప చేసే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో రెండు వర్గాలు రాళ్లు రావడంతో సిఐకి సైతం గాయాలయ్యాయి. రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన పలు స్కూటర్లను ఆందోళనకారులు ధ్వంసం చేశారు. అలాగే మున్సిపాలిటీకి సంబంధించిన డస్ట్ పిన్లు,చెత్తను తరలించే రిక్షాలను ఆందోళనకారులు ధ్వంసం చేశారు. రాజీవ్ కాలనీకి చెందిన ఒక యువకుడు కి గాయాలు కాగా కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అలాగే శ్రీరామ కాలనీకి చెందిన యువకులకు గాయాలు కాగా ఆసుపత్రి సిబ్బంది వైద్యం చేయించి పంపించారు. ఈ సంఘటనపై పలువురు యువకులు ఇచ్చిన సమాచారం మేరకు పట్టణ పోలీసులు వివరాలను నమోదు చేసుకున్నారు. ఆందోళనకారులు విచక్షణారహితంగా రాళ్ళు విసరడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఈ ఘటనలో ఇద్దరు వృద్ధులకు రాళు తగిలి గాయాలపాయలు అయ్యారు. ఇది ఎలా ఉండగా అర్ధరాత్రి సద్దుమణిగింది అన్న వ్యవహారం శుక్రవారం మధ్యాహ్నం మరల రాజుకుంది. కొవ్వూరు బ్రాందీ షాపు వద్ద ఇరువు వర్గాల యువకులకు మధ్య జరిగిన కొట్లాట మళ్లీ రాజుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఓ వర్గం యువకులు శ్రీరామ కాలనీలోని ఆ యువకుల ఇళ్లపై దాడులకు తెగబడ్డారు. ఈ దాడిలో మూడు మోటార్ సైకిల్ లు, ఒక ఆటో ధ్వంసం అయింది. ఈ ఘటనపై పోలీసులు ఆయా కాలనీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

-వివరాలు తెలుసుకున్న జిల్లా ఎస్పీ ..జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ అదనపు బలగాలతో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ జి. దేవకుమార్ తో పాటు డివిజన్ పరిధిలో పోలీస్ సిబ్బంది జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన పోలీస్ అదనపు పోలగాలు మోహరించాయి. మళ్లీ ఇరువర్గాల మధ్య ఘర్షణకు ఆస్కారం లేకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.

## జైలు వాతావరణం జైలులా కాకుండగా ఆశ్రమ వాతావరణమును తలపిస్తుంది

**- మహిళా ఖైదీలతో మాట్లాడి వారి క్షేమ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గజ్జల వెంకటలక్ష్మి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి రాజమండ్రిలో రెండు రోజులు పర్యటనలో భాగంగా నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ న్యూఢిల్లీ వారి ఆదేశానుసారం స్పెషల్ ప్రిజన్ ఫర్ వుమెన్ రాజమహేంద్రవరంను రెండు రోజులు సందర్శించారు. ఇందులో భాగంగా రెండవ రోజు శుక్రవారం జైలు మొత్తం తిరిగి చూసినారు. జైలు బ్యారక్కులు, కిచెన్, బెకెరి, స్కూల్, లైబ్రరీ, పిల్లల యొక్క విభాగం, పాక్షిక ఆరు బయలు జైలు సందర్శించి మొత్తం తనిఖీ చేసారు. మహిళా ఖైదీలతో మాట్లాడి వారియొక్క క్షేమ సమాచారములు వారికీ ఏర్పాటు చేయుచున్న సౌకర్యాలు గురించి ఆరా తీసి వారికి మంచి పరివర్తన కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి జైలు ను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ జైలు యొక్క వాతావరణం చాలా బాగుందని ఇది జైలులా కాకుండగా ఆశ్రమ వాతావరణమును తలపిస్తుందన్నారు. ఇంత వరకు సందర్శించిన జైలు లో స్పెషల్ ప్రిజన్ ఫర్ వుమెన్ రాజమహేంద్రవరం ఉత్తమ జైలుగా కొనియాడారు. ఖైదీలందరూ ఆరోగ్యముగా ఉన్నారని వారియొక్క భోజనం చాల రుచిగా ఉన్నదని బేకరీలో తయారు చేసిన బ్రెడ్ బిస్కట్స్ చాల బావున్నాయని మరియు సుదార్ పిండి వంటలు కూడా చాలా బావున్నాయని ఫుడ్ లైసెన్స్ సర్టిఫికెట్ తీసుకున్నందుకు మెచ్చుకున్నారు. మొదటి రోజు గురువారం మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి ఆరు బయలు జైలును సందర్శించి అక్కడ హెర్బల్ మొక్కలు, ఫలసాయం మొక్కలు, పూల మొక్కలు నాటారు. మహిళ ఖైదీలకు డెంటల్ పరీక్షలు జరిపినారు. స్త్రీల సంబంధిత వ్యాధుల నిమిత్తం గైనకాలజీ డాక్టర్లచే టెస్ట్ చేయించి, పిల్లల నిమిత్తం చిల్డ్రన్ స్పెషలిస్ట్ లు వచ్చి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళా ఖైదీలకు జనరల్ మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనంతరం జైలును సందర్శించి 7వ రాష్ట్రీయ మా పోషణ మాహ్ కార్యక్రమం ప్రారంభించి ఖైదీలకు పోషకాహారం యొక్క విశిష్టత గురించి తెలియజేశారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి రెండు రోజులు పర్యటనలో భాగంగా రెండవ రోజు శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి అతిధి గృహంలో రాజమహేంద్రవరం, ఎవిఎ రోడ్ శారదా నగర్ కు చెందిన మద్దుకూరి ప్రవీణ చౌదరి కలసి తన భర్త, అత్తమామలు, ఆడపడుచు వేధిస్తున్నారని వారి నుండి తనకు రావాల్సిన ఆర్థిక చేయూత కల్పించడంతో పాటు తనకు న్యాయం చేయాలని కమిషన్ చైర్ పర్సన్ వారికి వివరిస్తూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్పపర్సన్ స్పందిస్తూ న్యాయం చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి వెంట మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.విజయ కుమారి, జైలు సూపరింటెండెంట్ సిహెచ్. వసంత కుమారి, జైలరు, డిప్యూటీ జైలరు, మెడికల్ ఆఫీసర్, సైకియాట్రిస్ట్, పీడియాట్రిషన్, డెంటిస్ట్, మహిళ కమిషన్ లీగల్ కౌన్సిలర్ పూజిత యాదవ్, మహిళా కమిషన్ సూపర్నెంట్ మాధవి, పర్సనల్ సెక్రటరీ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళ్లలేక ఓ వ్యక్తి మృతి



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** అప్పుల బాధ తాళ్లలేక ఓ వ్యక్తి తాటాకు పాకలో శుక్రవారం తెల్లవారుజామున ఉరి వేసుకుని మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముక్కామల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుక ఉన్న చెల్లు వెంకన్న (56) తన ఇంటి సమీపంలో ఉన్న తాటాకు పాకలో ఉరి వేసుకుని మృతి చెందాడు. ఇక్కడ సరిగ్గా పనులు లేకపోవడంతో గత రెండు వారాల క్రితం హైదరాబాద్లో నివాసముంటున్న తన కుమార్తెల ఇంటికి వెళ్లారన్నారు. అనంతరం వారం కిత్రమే తిరిగి ఇంటికి వచ్చాడన్నారు. అప్పులు బాధలు ఎక్కువ కావడంతో తన సమీప బందువునకు స్థలాన్ని రూ.7.01లక్షలకు విక్రయించాడన్నారు. అందుకు అడ్వాన్సుగా రూ.1.50లక్షలు నగదును వెంకన్న తీసుకున్నాడన్నారు. ఈ నెల 19వ తేదీ రాత్రి ఇంటి బయట పడుకుంటానని అతని భార్య నాగమణికి చెప్పాడన్నారు. ఉదయం చూసే సరికి వెంకన్న పాకలో ఉరి వేసుకున్నాడని కుటుంబ సభ్యులకు స్థానికులు తెలిపారన్నారు. అప్పుల బాధ వల్లే మృతి చెంది ఉంటాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. మృతుని అన్న కుమార్డు చెల్లు వెంకట దుర్గా ప్రసాద్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.చిరంజీవి తెలిపారు. మృతదేహాన్ని అమలాపురం ఏరియా ఆస్పత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై చెప్పారు.

## ఘనంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి రాటమహోత్సవం



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** ఎర్రకొండ హైవే స్కూల్ దగ్గర శ్రీ కనకదుర్గ ఆధ్యాత్మిక పీఠం నందు అమ్మవారి రాట మహోత్సవాన్ని గురుభవాని రాజు ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గమ్మ కమిటీ సభ్యులు మరియు భక్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురుభవాని రాజు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వచ్చేనెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు దశమి మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతాయని,ఈ తొమ్మిది రోజులు కుంకుమ పూజలు,అర్చనలు కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతాయని తెలిపారు. అలాగే బోనాలు పండుగను ఘనంగా నిర్వహిస్తామని, అమ్మవారు ఊరేగింపుగా పురవిధుల గుండా ఊరేగింపుగా వెళ్తారని పేర్కొన్నారు. ఈ పండుగలను భక్తులందరూ సమిష్టిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. గ్రామ శ్రేయస్సు కోరి కుంకుమ పూజలు,బోనాలు, అమ్మవారి ఊరేగింపు పలు దైవిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా మహిళా నాయకురాలు శీర సాయి లక్ష్మి మాట్లాడుతూ ఎంతో నియమ నిష్ఠలతో ఈ నవరాత్రి వేడుకలు జరుపుకున్న వారికి అమ్మవారి కృపా కటాక్షములు కలుగుతాయని అన్నారు. ఈ రాట మహోత్సవ కార్యక్రమంలో శీర సాయి లక్ష్మి, సూర్య ప్రభాకర్, బండి అర్జున రావు,బోదూరి రాంబాబు, మచ్చకర్ల అప్పారావు, లావేటి బురయ్య, సోమిరెడ్డి నాయుడు, కలగా రమణ, పేపులు రాము, ఎం వి బ్రహ్మం, దేవి శెట్టి దొరబాబు,గున్న సత్తిబాబు,సోమిరెడ్డి సత్తిబాబు, పిల్ల త్రినాథ్, ముమ్మడి తులసమ్మ,చొల్లంగి లక్ష్మి,కసే గంగ, అప్పని కనక, బొడ్డేటి ధనలక్ష్మి, తేడ సోమేశ్వరి,లక్ష్మి రాజ్యం,పొగురి సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ కరపత్రాలు అందజేత



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం వచ్చి రాష్ట్రంలో 100 రోజులు పూర్తయిన సందర్భంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియపరుస్తూ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు కరపత్రాలు అంద చేయడం జరుగుతుంది. ఈ మేరకు మండలంలోని అన్ని పంచాయతీలలో కూటమి నాయకులు, అధికారులు ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి, గణజాల తాతారావు, చెక్క లోవరాజు, అద్దెపల్లి చిన్నారావు, బిజెపి నాయకులుచిల్లా శ్రీనివాస్, పి ఎస్ మల్లేశ్వరరావు, ప్రసాద్, సుధీర్,డిజిటల్ అసిస్టెంట్ లోవరాణి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మొక్కలు నాటిన నియోజకవర్గ బిజెపి ఇంచార్జీ గొరకపూడి చిన్నయ్య దొర



సామర్లకోట, మేజర్ న్యూస్ : భారత ప్రధాని,నరేంద్ర మోడీ జన్మదిన ఉత్సవాలు పురస్కరించుకొని, ఈ నెల 17 తేదీ నుండి అక్టోబర్ 2 వరకూ జరిగే "సేవా వార్షికోత్సవం కార్యక్రమం" లో భాగం గా శుక్రవారం పెద్దాపురం నియోజకవర్గ బిజెపి నాయకులు గొరకపూడి చిన్నయ్య దొర ఆధ్వర్యంలో సామర్లకోట చక్రవర్తి అపార్ట్మెంట్ ప్రాంత మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ బీజేపీ అధ్యక్షులు కాటమరెడ్డి ఏడుకొండలు,బీజేపీ నాయకులు కేదారిశెట్టి అర్జును, మరియ భైరవ్ ప్రసాద్, చుక్కా వేంకట రమణ, కొప్పన శ్రీను,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసులు సత్వారమే పరిష్కరించాలి



అమలాపురం, మేజర్ న్యూస్ : షెడ్యూల్డ్ కులాలు తెగల అట్రాసిటీ కింద నమోదైన కేసులు సత్వరమే పరిష్కరించి తగు న్యాయం చేకూర్చే దిశగా రెవెన్యూ, పోలీస్ న్యాయవ్యవస్థలు కృషి చేయాలని స్థానిక పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి పౌర హక్కుల రక్షణ ఎస్సీ ఎస్టీ దురాగతాల నివారణ చట్టం అమలుపై ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా, సమాజంలో ఎస్సీ,ఎస్టీలపై దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత, చట్టాల పట్ల అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నిర్దేశిత సమయం 60 రోజులలో చార్జి సీట్లు దాఖలు చేయాలని ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టులలో కేసుల సత్వర పరిష్కారం కొరకు ఎటువంటి జాప్యం జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. కేసుల సత్వర విచారణకు అవసరమైన ధ్రువ పత్రాలు ఎప్పటికప్పుడు తహశీల్దార్లు జారీ చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, రక్షణ కొరకు ఏర్పాటైన చట్టాల పటిష్ట అమలుకు పోలీస్, న్యాయ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు. గతంలో జరిగిన కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను, ఈ త్రైమాస కాలంలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ, బాధితులకు పరిహారాల పంపిణీ పురోగతిని సమీక్షించి, పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి అనుగుణంగా ఏర్పాటు కాబడిన ఎస్సీ ఎస్టీ ప్రత్యేక చట్టాలను అధికారులు పటిష్టంగా అమలు చేయాలన్నారు. స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ అట్రాసిటీ కేసులలో ఎఫ్ఐఆర్, చార్జిసీటు నమోదు ప్రస్తుత స్థితిగతులు పురోగతి అంశాల నివేదికలను ఇకపై నియోజకవర్గాల వారీగా రూపొందించి ముందుగా సంబంధిత ఎమ్మెల్యేలకు తెలియజేయాలని తదుపరి ఆ యొక్క కేసుల పట్ల వివరాలు తమకు కూడా తెలిసే అవకాశాలు ఉంటాయని తెలిపారు. తప్పుడు కేసులు విషయంలో ఏయే కారణాలు చేత ఆయా కేసులను తిరస్కరించారో కూడా తెలియజేయాలని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు పరిహారం ఉపాధి కల్పన విషయంలో జాప్యం జరగకుండా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. శాంతియుతమైన సామరస్యమైన పౌర జీవనాన్ని పెంపొందించేందుకు ఈ చట్టాల గురించి అన్ని వర్గాల ప్రజలకు సమగ్రమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ఆర్థిక సామాజిక రంగాలలో సమాన అవకాశాలను పొందేందుకు సామాజిక న్యాయం అందించేందుకు అగ్రవర్ణాల అత్యాచారాల నుండి రక్షణ పొందేందు కు ఈ చట్టం రూపొందించబడిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుల విచారణ వేగ వంతం చేసి బాధితులకు సత్వర న్యాయం, నష్ట పరిహారాలను అందించా లన్నారు. దోషులకు తప్పనిసరిగా శిక్ష పడాలని, అలాగే ప్రేరేపిత కేసులతో చట్టం దురుపయోగం కాకుండా చూడాలన్నారు. లక్షిత వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం చిత్తశు ద్ధితో కృషి చేస్తోందని, అదే స్ఫూర్తితో విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ప్రయోజనక రమైన, నిర్మాణాత్మకమైన సూచనలు, సమీక్షలతో ఎస్సీ, ఎస్టీ వర్గాల రక్షణ, హక్కుల పరిరక్షణ కొరకు పనిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల పరిశోధన విచారణ ప్రగతి, విచార ణ, కోర్టు కేసులలో కన్విక్షన్, బాధితులకు పరిహారం అంశాలపై పోలీస్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున మంజూరు చేస్తూ జీవనోపాదులు మెరుగుదలకు అంకితభావంతో కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ రెవెన్యూ అధికారులు డివిజన్ల వారీగా కేసు నెంబర్ల వారీగా ఎఫ్ఐఆర్ నమోదు, చార్జిషీట్ నమోదు నష్టపరిహారాలు చెల్లింపు, కేసు స్థితిగతులు న్యాయస్థానాలలో పురోగతి అంశాలపై సమీక్షించారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.వి.ఆర్. ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, సాంఘిక సంక్షేమశాఖ డిడి పి.జ్యోతిలక్ష్మి దేవి, ఆర్డీవోలు జి.కేశవర్ధన్ రెడ్డి, ఎస్.సుధా సాగర్, జె.వి.వి. సత్యనారాయణ, డీఎస్పీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కానూరు ఎస్సీ బాలుర హాస్టల్ నందు స్వచ్ఛత హీ సేవ ర్యాలీ




పెరవలి, మేజర్ న్యూస్ : కానూరు గ్రామంలో ఎస్సీ బాలుర హాస్టల్లో సెప్టెంబర్ 20వ తేదీ శుక్రవారం స్వచ్ఛత హి సేవ ర్యాలీనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భావన మధు పూర్ణ చందు, హాస్టల్ వార్డెన్ వినోద రావు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు. సర్పంచ్ మధు మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థి దశ నుండే ఈ అలవాట్లోని అలవర్చుకోవాలని సూచించారు.

## బాణాసంచా తయారీ కేంద్రాలు తనిఖీ



**పెద్దాపురం,మేజర్న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దాపురం మండల పరిధిలో గల జి.రాగంపేట, పెద్దాపురంలలో ఉన్నటువంటి బాణాసంచా తయారీ కేంద్రాలను పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో పోలీస్, అగ్నిమాపక, రెవెన్యూ, లేబర్ వెల్ఫేర్, ఇండస్ట్రియల్ శాఖలకు చెందిన అధికారులతో కలసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బాణాసంచా తయారీ సంస్థలలో ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా అగ్ని ప్రమాద నిరోధకాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసారా లేదా, తదితర అంశాలతో పాటు అధిక పేలుళ్ళు కలిగే రసాయనాలతో బాణాసంచా తయారుచేస్తున్నారా, తయారుచేసిన బాణాసంచా అధికంగా నిల్వ ఉంచుతున్నారా, తయారీ సంస్థలలో పనిచేస్తున్న వారికి భద్రతా నిబంధనల మేరకు జాగ్రత్తలు తీసుకున్నారా, తదితర అంశాలపై అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో డిప్యూటి తహశీల్దార్ కాంతారావు, ఫైర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీకి వసతులు కల్పించాలి

**– పిడిఎస్‌యు విజృంభణ డిమాండ్**




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రాజపూడి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల్లో మౌలిక వసతులు కల్పించి, అధ్యాపకులను నియమించి, ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభన) ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రాజపూడి గ్రామం జూనియర్ బాలికల కాలేజీ వద్ద జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి సతీష్ పాల్గొని, మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రవ్యాప్తంగా మండలానికి కో ఎడ్యుకేషన్ కాలేజీ కాకుండా వేరొక బాలికల కాలేజీ ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటినుంచి కూడా ఆ కళాశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థుల చదువులు అద్వానంగా మారాయని ఆయన విమర్శించారు. ఈ కాలేజీలో నిర్వహణకు గత ప్రభుత్వం వేలకోట్లు ఫండింగ్ రిలీజ్ చేసిందని, ఆ ఫండింగ్ అంతా ఏమైందని ఆయన ప్రశ్నించారు.పొత్తులో భాగంగా అధికారం చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వం కళాశాలలపై దృష్టి పెట్టకుండా మద్యం షాపులపై దృష్టి పెట్టి వాటిని ఎలాగా అభివృద్ధి పరచాలో అనే ఆలోచనలో ఉన్నారే తప్ప విద్యార్థుల భవిష్యత్ ఏంటని,వాళ్లకి ఏం అవసరాలు ఉన్నాయో అనేది పక్కన పెడుతున్నారని ఆయన తెలిపారు. ఇకనైనా విద్యాశాఖ మంత్రి వారు, ఉన్నత విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే ఇలాంటి కాలేజీలపై దృష్టి పెట్టి, మౌలిక వసతులు కల్పించి, కాలేజీలో ల్యాబ్లు, అధ్యాపకులను నియమించి, చదువులకు ఆటంకం కలగకుండా విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని, ఈ కాలేజీల ను అభివృద్ధి పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు.


## రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన పొలమూరు విద్యార్థి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని, పొలమూరు గ్రామములోని శ్రీ వీర రాఘవరెడ్డి లక్ష్మీ నరసయ్యమ్మ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న పెంకే వీర వెంకట సత్యనారాయణ అను విద్యార్థి టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎన్నికైనట్లు స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి సురేష్ అన్నారు. బుధవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాస్థాయిలో కాకినాడ లో జరిగిన అండర్ 14 విభాగంలో టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలో ఈ విద్యార్థి మూడవ స్థానాన్ని కైవసం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడేందుకు స్థానం సంపాదించాడని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు, క్రీడల్లో కూడా రాణించాలని అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని హై స్కూల్ విద్య కమిటీ చైర్మన్ వి.నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎన్నికై పొలమూరు హైస్కూల్ కు మంచి పేరు తెచ్చిన విద్యార్థి వీర వెంకట సత్యనారాయణ కు మెమొంటో బహుకరించారు. ఇతని విజయం సాధించిన విద్యార్థిని సత్తిరెడ్డి మాస్టారు, స్కూలు పి.డి ఎస్ ఎస్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు ద్వారంపూడి ఈశ్వర్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి, కొవ్వూరి వెంకట రెడ్డి (స్టీల్ కొట్టు రెడ్డి ), సత్తి దేవదాన్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించాలి

**– ఏలూరు రేంజ్ ఐ.జీ అశోక్ కుమార్**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** సాధారణ తనిఖీల్లో భాగంగా ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి అశోక్ కుమార్ కొత్తపేట పోలీస్ స్టేషన్ను శుక్రవారం పరిశీలించారు. స్టేషన్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా రికార్డులు,రిసెప్షన్,స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు.ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించి వాటి పరిష్కారానికి త్వరగతిన కృషి చేసి బాధితులకు న్యాయం చేయాలని ఎస్సై జి.సురేంద్రకు సూచించారు.అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.ఆయన వెంట జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు,రావులపాలెం టౌన్ సి.ఐ జేమ్స్ రత్న ప్రసాద్ పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వం.. మన ప్రభుత్వం.. ఎమ్మెల్యే చినరాజప్ప



పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ల పాలనలో 100 రోజులు సంక్షేమ పథకాల అమలులో వంద శాతం పూర్తి స్థాయిలో నెరవేర్చడం జరుగుతుందని, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. శుక్రవారం పెద్దాపురం మండలం, వడ్లమూరు గ్రామంలో ఎంపిడిఓ బత్తిన అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గ్రామ సర్పంచ్ దేవళ్ళ దుర్గా వరలక్ష్మీ దేవి సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి వంద రోజులలోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత కూటమి ప్రభుత్వం అనిపించుకుంటుందని, దానిలో భాగంగానే ఈ 100 రోజులలో పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటిన్‌లు, మెగా డిఎస్‌సి, ఫింఛన్‌లు ఒకేసారి 4వేలు పెంచిన ఘనత (వికలాంగులకు 7వేలు), ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్థులను భద్రత కల్పించడం, ప్రతీ నెల ఒకటవ తేదిన ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం, స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు మంజూరు, విజయవాడ నగరంలో వరదలు పది రోజుల పాటు సిఎం చంద్రబాబునాయుడు బస్‌లో ఉండి, నిద్రాహారాలు మాని ప్రజలను కాపాడడం వంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, త్వరలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరుగుతుందని, ఎమ్మెల్యే రాజప్ప తెలిపారు. పెద్దాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచడం జరుగుతుందని ఎమ్మెల్యే రాజప్ప తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు, బిజెపి నాయకులు విత్తనాల వెంకటరమణ తదితరులు మాట్లాడారు. అనంతరం శాఖల వారీగా ఆయా శాఖల అధికారులు వంద రోజులు కాలంలో చేపట్టిన పలు పథకాలపై ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెంకే సత్యవతి, టిడిపి నాయకులు మోటుకూరి నారాయణమూర్తి, ఎంపిటిసి పచ్చిపాల సతీష్, కందుల విశ్వేశ్వరరావు, కొత్తెం వెంకట శ్రీనివాసరావు, సర్పంచ్ తోట రామకృష్ణ, మొయిళ్ళ కృష్ణమూర్తి, దేవళ్ళ వరప్రసాద్, పాలచర్ల ఉమ మహేశ్వరరావు, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, సిడిపిఓ జి.ఉష, పశువైద్యులు డా.మస్తాన్ బీ, ఎపిఎం పుప్పాల సూర్యనారాయణ, ఏపిఓ ప్రభాకరరావు, హార్టికల్చర్ అధికారిణి సుజాత, ఇఓ & పిఆర్‌డి బి.బి.వి.వి.రమణ, పంచాయతీ సెక్రటరీ కళావతి, వెంకటేశ్వరరావు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక దారుఢ్యానికి పెంచుతాయి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం రామారావు పేటలో ఉన్న శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో గల శ్రీ ప్రకాష్ టేబుల్ టెన్నీస్ అకాడమీలో సి.బి.యస్.యి క్లస్టర్ – 7వ టేబుల్ టెన్నీస్ ఛాంపియన్ షిప్ 2024 – 25 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఏదో ఒక క్రీడలో రాణించాలని క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక దారుఢ్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. మరో అతిథి అయిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారులు లిరాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ, క్రీడల వలన క్రమశిక్షణ అలవడుతుందని, క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని మనం ఏ క్రీడలో రాణించాలని అనుకుంటున్నామో ఆ క్రీడలో క్రమం తప్పకుండా అభ్యసనం చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ అయిన పి.విశ్వనాథ్ మాట్లాడుతూ, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు యాజమాన్యం వారు ఎప్పుడూ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తారని, టేబుల్ టెన్నీస్ పోటీలు నిర్వహణ అనగానే మొదటిగా గుర్తుకొచ్చేది శ్రీ ప్రకాష్ సినర్జీ అకాడమీ అని శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాల డైరెక్టర్ విజయ్ ప్రకాష్ అన్ని రకాల ఏర్పాట్లు అధ్భుతంగా చేసారని తెలిపారు. ఈ టేబుల్ టెన్నీస్ పోటీల నిర్వాహకులు, ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నీస్ ఆర్గనైజింగ్ కమిటీ సీనియర్ వైస్ ప్రసిడెంట్ అయిన సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఈ పోటీలు అండర్–14, అండర్–17, అండర్–19 విభాగాల్లో బాయ్స్ అండ్ గర్ల్స్‌కు నిర్వహించడం జరుగుతుంది అని ఈ పోటీలకు సుమారు 350 విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరానికి చెందిన, బాల్ బ్యాడ్మింటన్ లో 11 సార్లు జాతీయ స్థాయిలో గెలుపుపొందిన క్రీడాకారులు అయిన శ్రీ కుమిలి రాంబాబు సన్మానించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ క్రీడలకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్న పాఠశాల శ్రీ ప్రకాష్ పాఠశాల అని, మా రోజుల్లో ఇలాంటి పాఠశాల ఉంటే అంతర్జాతీయ స్థాయిలో రాణించేవారమని చెబుతూ, ఈ సన్మానం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నీస్ అసోషియేషన్‌కు మరియు ప్రత్యేకించి విజయ్ ప్రకాష్‌కి ధన్యవాదములు తెలియజేశారు.




# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన సాగాలి

**– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం రంపచోడవరం మండలం బూసిగూడెంలో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ పరిశీలించడం జరిగింది. ముందుగా వివిధ తరగతులకు సంబంధించిన క్లాస్ రూములలో ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ విద్య ఏ విధంగా బోధిస్తుంది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సిలబస్ పూర్తి చేసి విద్యార్థులకు అర్థమైంది లేనిది తెలుసుకొని ఒకటికి రెండుసార్లు విద్యార్థులకు విద్యను బోధించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం మెనూ అమలు చేయాలని, అదేవిధంగా ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, ఎంతమంది విద్యార్థులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ ఆరా తీశారు. టెన్త్ క్లాసులో మంచి మార్కులతో పాస్ అయ్యి త్రిబుల్ ఐటీలో ఇంజనీరింగ్ సీటు వచ్చే విధంగా అదేవిధంగా సివిల్ సర్వీసు పోస్టులు సంపాదించుకునే విధంగా విద్యార్థులు బాగా చదవాలని ఏజెన్సీ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ప్రాజెక్ట్ అధికారి వెంట ప్రధానోపాధ్యాయులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమల్లో సదుపాయాలు ప్రాధాన్యత



**– సీఎస్ఆర్ కింద అభివృద్ధి పనులు –కలెక్టరు ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సంక్షేమ వసతి గృహాలలో "సి ఎస్ ఆర్" కింద వసతుల కల్పనపై దృష్టి కేంద్రీకరించనున్నట్లు, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు అంచనాలు అందచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో సంక్షేమ, పరిశ్రమల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సి ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాల ప్రస్తుత పరిస్థితి, చేపట్టవలసిన పనులు, అందుకు అనుగుణంగా సిద్ధం చేసిన ప్రతిపాదనలు పై వసతి గృహాల వారీగా సమీక్షించడం జరిగింది. నివాస యోగ్యంగా లేని, శిథిలావస్థ స్థితిలో ఉన్న వసతి గృహాలను వేరొక చోటకు మార్పు చెయ్యాలన్నారు. మరమ్మత్తులు, మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం వసతి గృహాల వారీగా పనుల పై సమీక్షించడం జరిగిందన్నారు. ఆమేరకు ఆయా పనులను కార్పొరేట్ సామాజిక బాధ్యతతో స్థానికంగా ఉండే పరిశ్రమల ఆధ్వర్యంలో చేపట్టడానికి పరిశ్రమల శాఖ, ఫాక్టరీస్ శాఖల అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ చెందిన వసతి గృహాలు కడియం (బాలికల ) , బాలుర వసతి గృహాలు రంగంపేట , దుద్దుకూరు, నల్లజర్ల , కానూరు, తాళ్లపూడి లలో చేపట్టవలసిన పనులకు సంబంధించి వివరాలు అందచేశారు. అదే విధంగా బీసీ సంక్షేమ పశు గృహాలకు సంబంధించి రాజమండ్రి బాలుర రాజమండ్రి పట్టణ ప్రాంతంలోని బిసి కాలేజీ బాయ్స్ హాస్టల్, నిడదవోలు బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ , కానూరు బిసి గర్ల్స్ హాస్టల్ లలో ప్రతిపాదించిన పనులు వివరించారు. రాజానగరం బాలుర , కోరుకొండ బాలికల కాలేజీ వసతి గృహాలను వేరొక భవనంలోకి మార్పు కు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశికాల ఆవరణలోని బాయ్స్ గర్ల్స్ హాస్టల్ గోకవరం బాయ్స్ హాస్టల్ పరిధిలో చేపట్టవలసిన పనులని అధికారులు తెలియ చేశారు. జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా పరిశ్రమల, పరిశ్రమల తనిఖీ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, సమగ్ర వివరాలు అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్ . అప్పలకొండ, పరిశ్రమంలో సహాయ సంచాలకులు పి.ప్రదీప్ కుమార్, జిల్లా ఫ్యాక్టరీస్ తనిఖీ అధికారి జి. స్వాతి, సంక్షేమ అధికారులు కే ఎస్ జ్యోతి, ఎమ్ సందీప్, బి. శశాంక లు పాల్గొన్నారు.

## తిరుమల పవిత్రతను నాశనం చేసిన మూర్ఖుడు జగన్ రెడ్డి

**– ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రజా ప్రభుత్వం ఏర్పడి 100 రోజులైన సందర్భంలో వారం రోజులు పాటు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందని అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి వెలసిన తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడలేని మూర్ఖుడని హిందువులు ఏ కార్యక్రమం చేసిన భార్యాభర్తల కలిసి చేయటం జరుగుతుందని కానీ తిరుమల బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు జగన్ రెడ్డి ఒక్కరే పట్టుబట్టలు సమర్పించే వారిని అక్కడే సగం పవిత్రతను దెబ్బతీసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈరోజు దేవుడు ఉన్నాడు అనడానికి నిదర్శనం ఇర్రిపాక శివాలయం వద్ద జరిగిన సంఘటనని రుజువు చేస్తుందని నిలువెత్తు నీళ్లలో ఏలేరు నది ప్రవహించిన 12 జ్యోతిర్లింగాలు పక్కనే 12 అడుగులు కోత కు గట్టు గురైన ఎక్కడ జ్యోతిర్లింగాలు చిక్కు చేదరలేదని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ లు అన్యమతస్తులను ఏర్పాటుచేసి తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల మనోభావాలను దెబ్బతీశాడని అన్నారు. తిరుమలలో లడ్డు ప్రసాదం తయారీలో జంతువుల కొవ్వును కలిపి ప్రసాదం తయారు చేస్తున్నారని చంద్రబాబు అన్ని రిపోర్టులు తెచ్చుకునే తిరుమల లడ్డు అపవిత్రతకు గురైందని తెలియజేయడం జరిగిందని దీనిపై కూడా వైసిపి కోర్టుకెళ్లడం సిగ్గు చేటు అని జ్యోతుల నెహ్రూ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఇర్రిపాక గ్రామ టిడిపి అధ్యక్షులు జ్యోతుల నాగబాబు, కొత్తూరు గ్రామ టిడిపి అధ్యక్షులు చింతల కన్నారావు, పోసి బాబు తదితరులు పాల్గొన్నారు.

## బోన్ కాన్సర్ భాదితునికి ఆర్థిక భరోసా ఇచ్చిన గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** ఆపదలో వున్న నిరుపేదలను ఆదుకునే గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం మండలం విశ్వేశ్వరాయపురం శివారు కత్తిమండ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గుబ్బల మల్లేశ్వరరావు గత కొంతకాలం క్రితంనుండి బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడని, ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం కూడా చేయించుకోలేని స్థితిలో వున్నాడని సంస్థ స్థానిక సభ్యుడు చెల్లుబోయిన సుబ్రహ్మణ్యం మా సంస్థకు తెలియజేయడంతో ట్రీట్మెంట్ నిమిత్తం 38500రూపాయిలు సంస్థ సభ్యులు, గ్రామపెద్దల సమక్షంలో అందజేశామని అధ్యక్షులు కట్టా భాస్కర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ అకౌంటెంట్ గుబ్బల శ్రీనివాస్, సభ్యులు బైరిశెట్టి వెంకటరమణ, కట్టా శివ, కడలి రాంబాబు, కడలి శ్రీనివాస్ బొంతు గోపాలకృష్ణగారు, చెల్లుబోయిన సూర్యం మాస్టారు గారు, గుబ్బల సత్యనారాయణ మూర్తి గారు, కోళ్ల జయబాబు గారు తదితరులు పాల్గొన్నారు.